


SHIVA SURYA TELUGU DAILY

# శివసూర్య

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక




కర్నూలు సంపుటి : 03, సంచిక : 331 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ఆదివారం -09- ఆగష్టు- 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

## చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

### టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు

- గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేడర్‌కు చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం




అమరావతి: ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. మిగతా 2 లో



### ఏపీపై ఎల్‌నినో పంజా.. కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

- ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన
- ప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శ
- రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి
- రైతులకు నష్టపరిహారం, రుణాల రీషెడ్యూల్ సహా పలు డిమాండ్లు
- వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను విరుస్తామని హెచ్చరిక

### ఇరాన్‌తో యుద్ధం నుంచి అమెరికా తప్పుకోవాలి: జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్



- ఇరాన్‌తో ఐదు నెలలుగా సాగుతున్న యుద్ధం
- అమెరికా ఆయుధ నిల్వలు పడిపోయాయంటూ కథనాలు
- యుద్ధం కొనసాగితే ప్రతికూల ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న డాన్ కేన్



### నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ..!: విద్యార్థులను నవ్వించిన ప్రధాని మోదీ

- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో బాబా బాగేశ్వర్ పేరును ప్రస్తావించిన ప్రధాని
- డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారన్న మోదీ
- 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం, ప్రతిభావంతులకు పురస్కారాలు
- ప్రతిభావంతులైన విద్యార్థినుల సంఖ్య పెరగాలంటూ సరదాగా వ్యాఖ్య

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా 2 లో

### మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ.. పొత్తు పునరుద్ధరణ దిశగా బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కసరత్తు?



- డీలిమిటేషన్ కు మద్దతు ప్రకటించిన సుఖ్‌బీర్ సింగ్ బాదల్
- గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన శిరోమణి అకాలీదళ్
- ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ పరిణామాలు

### ప్రపంచం ఎలా మారుతుందో చెప్పలేం.. కానీ, గెలవాలంటే..!: యువతకు మోదీ కీలక సందేశం



- ఎప్పటికప్పుడు నేర్చుకునేవారే విజయం సాధిస్తారన్న మోదీ
- టెక్నాలజీతో ఉద్యోగాలు, పరిశ్రమలు మారుతున్నాయని వ్యాఖ్య
- యువత నిర్ణయాలు 'వికసిత్ భారత్'పై ప్రభావం చూపుతాయని వెల్లడి
- వచ్చే 30-35 ఏళ్లు యువతకు కీలకమని హితవు



### నేడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లనున్న కేసీఆర్

- అనారోగ్య కారణాలతో ఇటీవల కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి
- పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించనున్న కేసీఆర్
- ఇప్పటికే పెద్ది కుటుంబానికి రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించిన కేసీఆర్

## వరి సాగులో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరించాలి

- వర్షపాతం అంచనాలను పరిశీలిస్తే అత్యంత జాగ్రత్తతో పంటల ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది
- రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల ప్రస్తుత పరిస్థితిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- ఒకసారి తడిపే అవకాశం లభించినా, రెండోసారి నీరు అందించే పరిస్థితి అనిశ్చితంగా మారే అవకాశం ఉంది



హైదరాబాద్: ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరించాలనిరాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మిగతా 2 లో



### మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారు.. లోకేశ్ రాజీనామా చేయాలి: రోజా డిమాండ్

- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలన్న రోజా
- లంచాలు తీసుకుని అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపణ
- ప్రధాని మోదీ స్పందించి చర్యలు తీసుకోవాలన్న రోజా



### కేసీఆర్ చేసినన్ని యాగాలు దేశంలో ఎవరూ చేసి ఉండరు: కేటీఆర్

- ముఖ్యమంత్రి రేవంత్‌కు వ్యవసాయంపై అవగాహన శూన్యమన్న కేటీఆర్
- నీటి హక్కుల పరిరక్షణ కోసం మరో ఉద్యమానికి సిద్ధమన్న కేటీఆర్
- 24 గంటల కరెంటు ఇస్తున్నట్లు నిరూపించాలని సవాల్
- ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ తీవ్ర పోరాటం చేస్తుందని వెల్లడి

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత మిగతా 2 లో

## ఎంత బిజీగా ఉన్నా వ్యాయామానికి సమయం ఇస్తాం

### ఫిట్‌నెస్‌లో క్రమం తప్పకుండా చేయడమే కీలకమని వ్యాఖ్య

- రాహుల్ గాంధీ ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదే.. రోజుకు గంట కేటాయిస్తూ ఏం చేస్తారంటే?
- మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్, యోగా చేస్తానని వెల్లడి
- వ్యాయామంతో పాటు ఆహారం, జీవనశైలి ముఖ్యమని సూచన



ఢిల్లీ: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడమే తన ఫిట్ నెస్ రహస్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఇటీవల నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఓ నెటిజన్ తన ఫిట్‌నెస్ రొటీన్ గురించి అడగ్గా.. మిగతా 2 లో




### 'అద్దెకు బాయ్‌ఫ్రెండ్' మోసం.. యువతులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక

- సోషల్ మీడియాలో 'అద్దెకు బాయ్‌ఫ్రెండ్' ప్రకటనలపై సజ్జనార్ హెచ్చరిక
- యువతులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కొత్త సైబర్ మోసం
- ఆకర్షణీయమైన ప్యాకేజీలు చూపి అడ్వాన్స్ డబ్బులు వసూలు
- డబ్బులు తీసుకున్న తర్వాత అకౌంట్లను బ్లాక్ చేస్తున్న కేటుగాళ్లు

## రాహుల్ గాంధీ ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదే..
## రోజుకు గంట కేటాయిస్తూ ఏం చేస్తారంటే?

ఢిల్లీ: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడమే తన ఫిట్ నెస్ రహస్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఇటీవల నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఓ నెటిజన్ తన ఫిట్‌నెస్ రొటీన్ గురించి అడగ్గా.. ఆయన తన వ్యాయామ అలవాట్లను వెల్లడించారు. తాను మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్ చేస్తానని రాహుల్ తెలిపారు. ఇటీవల యోగాను కూడా తన వ్యాయామంలో భాగం చేసుకున్నట్లు చెప్పారు. ఇలా ఒకే రకమైన వర్కౌట్‌కు పరిమితం కాకుండా స్ట్రెంత్, ఏరోబిక్, కార్డియోపై దృష్టి పెడతానని వివరించారు.

రోజుకు గంట.. తప్పనిసరి

ఫిట్‌నెస్ కోసం రోజుకు గంట సమయం కేటాయిస్తానని రాహుల్ చెప్పారు. ఖాళీ సమయం దొరికినప్పుడు మాత్రమే వ్యాయామం చేయడం కాకుండా.. తన రోజువారీ జీవితంలోనే దానికి ప్రత్యేక స్థానం కల్పించానని తెలిపారు. ఎంత బిజీగా ఉన్నా వ్యాయామాన్ని మాత్రం వాయిదా వేయనని చెప్పారు. అవసరమైతే రాత్రి 11 గంటలకు కూడా వ్యాయామం చేస్తానని పేర్కొన్నారు. ఫిట్‌నెస్ కోసం అనువైన సమయం కోసం ఎదురుచూడకుండా.. మనమే సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు.

అసలైన సీక్రెట్

మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్, యోగా కంటే తన ఫిట్‌నెస్‌లో ముఖ్యమైన విషయం పట్టుదల, క్రమం తప్పకుండా కొనసాగించడమే అని రాహుల్ తెలిపారు. కొన్ని రోజులు ఉత్సాహంగా వ్యాయామం చేసి.. ఆ తర్వాత నెలల తరబడి మానేయడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని చెప్పారు. నిరంతరం చేస్తూ ఉంటేనే దాని ఫలితం క్రమంగా పెరుగుతుందని వివరించారు.

వ్యాయామం ఒక్కటే సరిపోదు

ఫిట్‌నెస్ కోసం కేవలం వ్యాయామంపైనే ఆధారపడటం సరిపోదని రాహుల్ అన్నారు. ఆహారం, వ్యాయామం, జీవనశైలి.. మూడింటినీ బ్యాలెన్స్‌డ్‌గా చూసుకోవాలని సూచించారు. ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికంగా మద్యం తాగుతూ లేదా తరచూ అనారోగ్యకరమైన చిరుతిళ్లు తింటూ కేవలం వ్యాయామం చేయడం వల్ల ఆశించిన ఫలితాలు రావని పేర్కొన్నారు. మొత్తంగా ఫిట్‌నెస్‌ను ఒక వ్యాయామానికి పరిమితం చేయకుండా.. మంచి ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని కలిపి కొనసాగించడమే ముఖ్యమని రాహుల్ సూచించారు.

## చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు
## ప్రచారమే నిజమనుకుంటారు: చంద్రబాబు

అమరావతి: ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## నేడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లనున్న కేసీఆర్

హైదరాబాద్: పార్టీ ఆవిర్భావం నుంచి తనకు అత్యంత ఆప్తుడిగా, ముఖ్య అనుచరుడిగా ఉన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయన కుటుంబాన్ని స్వయంగా పరామర్శించనున్నారు. ఇందుకోసం నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని పెద్ది స్వగ్రామమైన నల్లబెల్లికి రేపు ఆయన వెళ్లనున్నారు. ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి కష్టకాలంలో పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందనే భరోసా ఇవ్వనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబంతో పాటు నర్సంపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కలిసి కేసీఆర్ ధైర్యం చెప్పనున్నారు. కాగా, ఇప్పటికే పెద్ది కుటుంబాన్ని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఏపీపై ఎల్‌నినో పంజా..
## కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని షర్మిల ఆరోపించారు. "పాలనను గాలికొదిలేసి, కులమత కొట్లాటల్లో, కేసుల్లో, మోదీ పొగడ్త సభల్లో మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బిజీగా ఉన్నారు. అటు వైసీపీ, ఇటు కూటమి రెండూ ఒకటే. వీరికి రాష్ట్రం, ప్రజల బాగోగులు పట్టవు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆరేడు నెలలుగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందని ప్రపంచవ్యాప్తంగా హెచ్చరికలు వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కనీస కంటింజెన్సీ ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని దుయ్యబట్టారు. జిల్లాల వారీగా సమీక్షలు, రైతులకు మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం క్వాంటం, డేటా సెంటర్లంటూ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న లక్షలాది రైతుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరఫున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు.

కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:

1. ఎండిపోయిన పంటలకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలి. 2. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలి. 3. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు కూడా నీరందేలా చూడాలి. 4. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి. 5. రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి. 6. ఎల్‌నినో నష్టాలను అంచనా వేసి ప్రతి రైతుకు ఉచితంగా పంటల బీమా వర్తింపజేయాలి. 7. పశుగ్రాసం కొరత తీర్చేందుకు పాడి రైతులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలి. తక్షణమే మేల్కొని మంత్రులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రైతులను ఆదుకోవాలని షర్మిల సూచించారు. "ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే రైతులు, ఇతర వర్గాల ప్రజలతో కలిసి మీ సర్కారు వెన్ను విరిచి మరీ నిలదీస్తారని మరవకండి" అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఇరాన్‌తో యుద్ధం నుంచి అమెరికా తప్పుకోవాలి:
## జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్

ఢిల్లీ: ఇరాన్‌తో గత ఐదు నెలలుగా సాగుతున్న యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలు పడిపోతుండటంతో... యుద్ధానికి ముగింపు పలకాలనే డిమాండ్లు స్వదేశంలో వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో, అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్, అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కార్యవర్గానికి తీవ్ర హెచ్చరికలు చేసినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. కేవలం వైమానిక దాడులతో నిర్దేశిత లక్ష్యాలను సాధించలేమని, యుఎస్-ఇరాన్ యుద్ధం మరింత విస్తరిస్తే తీవ్ర ప్రతికూల ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ట్రంప్ సలహాదారులకు అంతర్గతంగా స్పష్టం చేశారు. ఈ అంశంపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్‌లతో ఆయన చర్చించినట్లు సమాచారం. మరోవైపు, సుదీర్ఘ వైమానిక దాడుల వల్ల అమెరికాకు చెందిన 80 శాతం మిసైల్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్లు, సగానికి పైగా పేట్రియాట్ క్షిపణులు ఖాళీ అయ్యాయనే కథనాలను ట్రంప్ ఖండించినప్పటికీ, ఆయుధ కొరతపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో యుద్ధానికి ముగింపు పలకాలని డాన్ కేన్ సూచించడం అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తోంది.

## నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ..!
## విద్యార్థులను నవ్వించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ (ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసులోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు. "మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమయ్యారు. కానీ, మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకోవట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళుతున్నారు" అని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధాని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా స్పందిస్తూ.. "ప్రతిభావంతులైన విద్యార్థుల్లో కొంతమంది ఆడపిల్లలు ఉంటే బాగుండేది. క్షమించాలి, కొందరు కాదు, చాలామంది ఉండాలి" అని వ్యాఖ్యానించడంతో సభలో మరోసారి నవ్వులు విరిశాయి. అనంతరం ఐఐటీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రజ్ఞ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదుపాయం ఏఐ, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఐఐటీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు క్యాంపస్ జీవితం, స్నేహితులు, గురువులు ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ విద్యార్థులకు సూచించారు.

## కేసీఆర్ చేసినన్ని యాగాలు దేశంలో
## ఎవరూ చేసి ఉండరు: కేటీఆర్

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించినన్ని యాగాలు దేశంలో మరెవరూ చేసి ఉండరని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దైవబలం సిద్ధించాలంటే ముందుగా మానవ ప్రయత్నం ఉండాలని, యాగాలు నిర్వహిస్తూనే ప్రభుత్వాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు దేవాలయాలకు వెళ్లడాన్ని ఎగతాళి చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయం, రైతాంగ సమస్యలపై కనీస అవగాహన లేదని ఆయన ఆరోపించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి, ఆ జిల్లాకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తుంటే ఇక్కడి ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. గోదావరి బోర్డు సమావేశంపై ప్రభుత్వ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్ర శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ 24 గంటల విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. 'హైడ్రా' పేరుతో పేదలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. నీటి హక్కుల పరిరక్షణ కోసం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ తరహాలోనే మరో భారీ పోరాటానికి సిద్ధమవుతామని కేటీఆర్ హెచ్చరించారు.

## మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ..
## పొత్తు పునరుద్ధరణ
## దిశగా బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కసరత్తు?

ఢిల్లీ: శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమైన మరుసటి రోజే కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు బాదల్ మద్దతు ప్రకటించారు. దీంతో, పంజాబ్‌లో బీజేపీ - అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తోందనే చర్చలు ఊపందుకున్నాయి. ప్రధానితో జరిగిన భేటీ సానుకూలంగా జరిగిందని, పంజాబ్ అభివృద్ధి, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కూటమి పునరుద్ధరణ దిశగా అడుగులు పడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన అకాలీదళ్, ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో మళ్లీ కమలం పార్టీతో జతకట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పునర్విభజనపై కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతు పలకడం కూడా ఈ పొత్తు సంకేతాలలో భాగమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భేటీ పంజాబ్ రాజకీయాల్లో కొత్త మైత్రికి దారితీస్తుందనే చర్చలు జోరందుకున్నాయి.

## వరి సాగులో అప్రమత్తంగా ఉండాలి
### మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరించాలనిరాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సంబంధిత వర్గాలతో కూడిన జిల్లా నీటిపారుదల సలహా మండళ్లు ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో తప్పనిసరిగా సమావేశమై జలాశయాల నీటి నిల్వలు, ఆశించదగిన నీటి ప్రవాహాలు, స్థానిక వర్షపాతం, తాగునీటి అవసరాలు, కమాండ్ ఏరియాల్లోని సాగు పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి రైతులకు శాస్త్రీయమైన, విశ్వసనీయమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వీలైన జిల్లాల్లో రేపటి నుంచే నీటిపారుదల సలహా మండళ్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ మండళ్లు కేవలం నీటి విడుదలలపై నిర్ణయాలు తీసుకునే వేదికలు మాత్రమే కాకుండా రైతులు ఏ పంట వేస్తే భవిష్యత్తులో నష్టపోకుండా ఉంటారో ముందుగానే తెలియజేసే బాధ్యతాయుతమైన వ్యవస్థగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న జలాశయాల నీటి నిల్వలు, రుతుపవనాల మిగిలిన కాలంలో వర్షపాతం అంచనాలను పరిశీలిస్తే అత్యంత జాగ్రత్తతో పంటల ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాజెక్టుల కింద రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలను సాగు చేయవద్దని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. ఆగస్టు తొలి వారంలో కురిసిన వర్షాలతో కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఆ వర్షాలను ఆధారంగా చేసుకుని రైతులు వరి సాగుకు వెళ్లడం సముచితం కాదన్నారు. ఒకసారి తడిపే అవకాశం లభించినా, రెండోసారి నీరు అందించే పరిస్థితి అనిశ్చితంగా మారే అవకాశం ఉందని, ప్రస్తుతం ప్రోత్సహించి రైతులను పంట వేయించి రెండు మూడు నెలల తర్వాత ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. ప్రతి కమాండ్ ఏరియాలో ఎంత మేరకు సాగునీరు అందించగలమో, ఎక్కడ పరిమితులు ఉన్నాయో కలెక్టర్లు, నీటిపారుదల ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు రైతులకు అధికారికంగా తెలియజేయాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల ప్రస్తుత పరిస్థితిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు ఇంకా ఆశించిన స్థాయికి చేరుకోలేదని పేర్కొంటూ, ఆయా కమాండ్ ఏరియాల్లో నేల స్వభావం, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని ఆయన ఆదేశించారు. వచ్చే వేసవిలో రాష్ట్రంలో ఎలాంటి తాగునీటి సంక్షోభం తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన నీటి నిల్వలను పరిరక్షించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక లేదా రాజకీయ ఒత్తిళ్లకు లోనై విచక్షణారహితంగా నీటిని విడుదల చేయరాదని హెచ్చరిస్తూ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్, నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబుతో సమన్వయం చేసుకుని భవిష్యత్తు తాగునీటి అవసరాలకు తప్పనిసరిగా ఎంత నీటిని నిల్వ ఉంచాలనే అంశాన్ని నిర్ణయించాలని ఆదేశించారు. అదే వీడియో కాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల అనంతరం అర్హులైన కొత్త లబ్ధిదారులను ప్రజాపంపిణీ వ్యవస్థలో చేర్చి రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. ఈ క్రమంలో సుమారు 61 లక్షల మంది కొత్త లబ్ధిదారులను చేర్చి దాదాపు 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 1.06 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థ సేవలు అందుతున్నాయని, ప్రతి నెల సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం స్థానంలో ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 15న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

## మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారు..
## లోకేశ్ రాజీనామా చేయాలి: రోజా డిమాండ్

అమరావతి: ఏపీ డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా డిమాండ్ చేశారు. వైసీపీ పిలుపు మేరకు నగరిలో చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్షలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ అక్రమాలపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. మెరిట్ ఉన్న అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, లంచాలు దండుకుని అనర్హులకు కట్టబెట్టారని తీవ్రంగా ఆరోపించారు. ఈ ఘటనలపై మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ స్పందించి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ దీక్షా శిబిరాలపై కోడిగుడ్లతో దాడులు చేస్తూ భయాందోళనలకు గురిచేస్తున్నారని రోజా మండిపడ్డారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన తిరుపతి, చిత్తూరు జిల్లాల వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించే వరకు నిరసనలు ఆపేది లేదని, తిరుపతిలో త్వరలోనే భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రపంచం ఎలా మారుతుందో చెప్పలేం..
## కానీ, గెలవాలంటే..!: యువతకు మోదీ కీలక సందేశం

ఢిల్లీ: ప్రపంచం వేగంగా మారుతోంది.. టెక్నాలజీతో పాటు ఉద్యోగాలు, పరిశ్రమలు కూడా కొత్త రూపం దాలుస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ ప్రయాణంలో ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ఉండేవారే భవిష్యత్తులో విజయం సాధిస్తారని అన్నారు. ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో శనివారం మోదీ ప్రసంగించారు. ప్రపంచంలో వ్యూహాత్మక మార్పులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. టెక్నాలజీ అభివృద్ధి ఈ మార్పులకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రాబోయే 20-30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో కచ్చితంగా చెప్పలేమన్నారు. అయితే మార్పులు సవాళ్లతో పాటు కొత్త అవకాశాలను కూడా తీసుకొస్తాయని తెలిపారు. ప్రస్తుత తరం యువతకు ప్రత్యేక బాధ్యత ఉందని మోదీ అన్నారు. వచ్చే 30-35 ఏళ్లలో వారు తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణంపై ప్రభావం చూపుతాయని చెప్పారు. తాము తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుందో యువత ఆలోచించాలని సూచించారు. పరిశోధన, కొత్త ఆలోచనల్లోనూ యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ పథకం ద్వారా యువ పరిశోధకులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ పరిశోధనా సంస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. పరిశోధన రంగానికి రూ.1 లక్ష కోట్ల వరకు నిధులు సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' ద్వారా ప్రముఖ అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ దేశంలోని చిన్న పట్టణాలకూ అదనపు ఖర్చు లేకుండా అందుతున్నాయని మోదీ తెలిపారు. ఐఐటీ ఢిల్లీలో 3,000 మందికి పైగా విద్యార్థులకు పట్టాలు అందించారు. ఇందులో 587 మంది పీహెచ్‌డీ విద్యార్థులు ఉన్నారు. అదే కార్యక్రమంలో ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇది ఏఐ, డేటా సైన్స్, ఆధునిక కంప్యూటింగ్, పరిశోధనకు ఉపయోగపడనుంది.

## త్వరలో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల

అమరావతి: రాష్ట్రంలో త్వరలోనే మెగా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ప్రకటించారు. ఇదే సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని, సున్నా స్థానాలకే పరిమితం కావాల్సి ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. శనివారం నెల్లూరులో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఒక గొడ్డలి పార్టీ అని, ఆ పార్టీ నేతలు సైకోల్లా ప్రవర్తిస్తున్నారని నారాయణ మండిపడ్డారు. ఉన్నత న్యాయస్థానాలు హెచ్చరించినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదని విమర్శించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని వైసీపీ నేతలు డిమాండ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 16,000 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నందుకా లోకేశ్ రాజీనామా చేయాలని కోరుతున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం ప్రాజెక్టు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ధర్నాలకు దిగుతోందని నారాయణ ఆరోపించారు. ఆ పార్టీ చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు సొంత పార్టీ నేతల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోందని, 'మావిగన్' అంటూ చేస్తున్న రాద్ధాంతాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.

## త్వరలోనే ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మరణవార్త..
## ఇజ్రాయెల్ మీడియాలో సంచలన కథనాలు!

ఢిల్లీ: ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఆరోగ్యంపై మరోసారి చర్చ మొదలైంది. ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ ఇజ్రాయెల్ మీడియా సంచలన కథనాలు ప్రచురించింది. త్వరలోనే ఆయన మరణవార్త వినాల్సి రావచ్చంటూ ఇరాన్ అధికార వర్గాలకు చెందిన వ్యక్తులు పేర్కొన్నట్లు మరో కథనం వెల్లడించింది. అయితే ఈ వార్తలను ఇరాన్ అధికారికంగా ధ్రువీకరించలేదు. ఇజ్రాయెల్‌కు చెందిన ఛానల్ 14.. ఇరాన్‌లోని తమ వర్గాలను ఉటంకిస్తూ మొజ్తబా ఖమేనీ ఆరోగ్య పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని పేర్కొంది. ఇదే సమయంలో ఇరాన్‌వైర్ కూడా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రభుత్వానికి సన్నిహితంగా ఉన్న వర్గాలను ఉటంకిస్తూ ఆయన ఆరోగ్యంపై కీలక వివరాలను వెల్లడించింది. ఇరాన్‌వైర్ కథనం ప్రకారం.. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడి తర్వాత మంత్రివర్గ సభ్యులను ఇప్పటి వరకు మొజ్తబా ప్రత్యక్షంగా కలవలేదని తెలుస్తోంది. ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉందని, ఏ క్షణంలోనైనా మరణించే అవకాశం ఉందన్న ప్రచారం ఇరాన్ అత్యున్నత నాయకత్వ వర్గాల్లో జరుగుతోందని ఆ కథనం పేర్కొంది. పెజెష్కియాన్ మంత్రివర్గానికి సన్నిహితంగా ఉన్న ఓ వ్యక్తి.. మొజ్తబా శారీరక పరిస్థితి బాగోలేదని, ఆయన మరణవార్త వినాల్సి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదని వ్యాఖ్యానించినట్లు ఇరాన్‌వైర్ తెలిపింది. మొజ్తబా ఖమేనీ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు బహిరంగ కార్యక్రమాల్లో కనిపించలేదు. ప్రసంగాలు కూడా చేయలేదు. ఆయన పేరుతో ఇరాన్ అధికారిక మీడియా కేవలం లిఖితపూర్వక ప్రకటనలను మాత్రమే విడుదల చేస్తోంది. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇరాన్ అధికారులు మాత్రం గతంలో ఈ వార్తలను ఖండించారు. ఫిబ్రవరి దాడుల్లో మొజ్తబాకు తీవ్ర గాయాలు కాలేదని స్పష్టం చేశారు. ఇటీవల అధ్యక్షుడు పెజెష్కియాన్ కూడా సుప్రీం లీడర్‌తో ప్రస్తుతం కమ్యూనికేషన్ కష్టంగా ఉందని.. అయినప్పటికీ ప్రభుత్వానికి ఆయనే ప్రధాన బలమని పేర్కొన్నారు.

## చర్చలకు సిద్ధం.. కానీ లొంగిపోయే ప్రసక్తే లేదు
## ఇరాన్ అధ్యక్షుడి సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: అమెరికా సహా పాశ్చాత్య దేశాలు విధిస్తున్న ఆర్థిక, దౌత్యపరమైన ఆంక్షలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తీవ్రంగా స్పందించారు. శాంతియుత చర్చలకు తాము ఎల్లప్పుడూ సిద్ధమే అయినా, బలవంతపు ఆంక్షలు, బెదిరింపులతో తమను లొంగదీసుకోవచ్చని భావిస్తే అది అపోహే అవుతుందని ఆయన తేల్చి చెప్పారు. ప్రపంచ దేశాలతో పరస్పర గౌరవంతో కూడిన సంబంధాలనే కోరుకుంటున్నామని, అయితే తమ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. టెహ్రాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "ఇరాన్ ఏ దేశంతోనూ యుద్ధాన్ని గానీ, ఉద్రిక్తతలను గానీ కోరుకోవడం లేదు. ప్రాంతీయ, అంతర్జాతీయ వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధం" అని తెలిపారు. అయితే, చర్చల పేరుతో ఏకపక్ష నిబంధనలు రుద్దాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. "ఆంక్షలు, బెదిరింపుల ద్వారా ఇరాన్‌ను లొంగదీసుకోవచ్చని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమే అవుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని విస్తరిస్తోందన్న ఆరోపణలతో అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) గత కొన్నేళ్లుగా ఆ దేశంపై కఠిన ఆర్థిక ఆంక్షలు విధిస్తున్న విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. ఈ క్రమంలో, దేశ ప్రయోజనాల విషయంలో కఠినంగా ఉంటామని పెజెష్కియాన్ అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సందేశం ఇచ్చారు. బాహ్య ఒత్తిడిని తట్టుకునేందుకు స్వయం సమృద్ధి సాధించడం, చైనా, రష్యా వంటి ఆసియా దేశాలతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తున్నామని అధ్యక్షుడు పెజెష్కియాన్ తెలిపారు. పాశ్చాత్య దేశాలతో ఆంక్షల నుంచి ఉపశమనం కావాలంటే అది సమానత్వ ప్రాతిపదికన జరిగే చర్చల ద్వారానే సాధ్యమవుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

## శ్రీశైలానికి పోటెత్తిన వరద..
## నిండుకుండలా మారుతున్న జలాశయం

శ్రీశైలం: కృష్ణా నది ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. శుక్రవారం రాత్రి 9 గంటల సమయానికి జూరాల ప్రాజెక్టు నుంచి 2,57,059 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయగా, శ్రీశైలం జలాశయానికి 2,11,331 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం అది 874.70 అడుగులకు చేరుకుంది. జలాశయం పూర్తిస్థాయిలో నిండటానికి మరో 10 అడుగుల మేర నీరు చేరాల్సి ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 162.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రానున్న రెండు, మూడు రోజుల్లో నీటి నిల్వ 200 టీఎంసీలను దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సుమారు 2 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు. భారీగా వరద నీరు వస్తుండటంతో అధికారులు జలవిద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. తెలంగాణ పరిధిలోని ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 21,189 క్యూసెక్కుల నీటిని వినియోగించి 7.319 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో 9,603 క్యూసెక్కుల నీటితో 1.684 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. విద్యుదుత్పత్తి అనంతరం 30,792 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. వీటితో పాటు వెలిగోడుకు 4,000 క్యూసెక్కులు విడుదల చేయగా, శనివారం గోరకల్లు జలాశయానికి మరో 4,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## మంత్రాలయానికి తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యుడు డా.కిషోర్ సందర్శన



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 8:తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యుడు డా.కిషోర్ కుటుంబ సమేతంగా మంత్రాలయం చేరుకున్నారు.ముందుగా మాంచాలమ్మ దేవిని దర్శించుకుని,అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. వారికి శ్రీ మఠం అధికారులు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి వారికి శేష వస్త్రం జ్ఞాపిక ఇచ్చి ఫలమంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రమాదేవి,జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ‘నమ్మరాయరు’ సినిమా ప్రారంభం - 4 భాషల్లో నిర్మాణం



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 8:మంతాంబుజ మూవీస్ నిర్మిస్తున్న ‘నమ్మరాయరు’ చిత్రం ప్రారంభోత్సవం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ చిత్రాన్ని కన్నడ,తెలుగు,తమిళ్,హిందీ నాలుగు భాషల్లో నిర్మిస్తున్నారు.ప్రొడ్యూసర్ మంతాంబుజ.కథ,చిత్రీకరణ,సంగీతం,దర్శకత్వం మధుసూదన్ హవల్దార్.హీరో పుష్కర్,హీరోయిన్ ప్రేరణ.చిత్రంలో స్వామీజీ సన్నివేశం ఉంటుందని నిర్మాత తెలిపారు.

## మంత్రాలయం: వైసీపీ రిలే నిరాహార దీక్ష



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 8:రాఘవేంద్ర కూడలిలో వైసీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలు, ఫీజు రియింబర్స్మెంట్ విడుదల, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌతాళం మండల అధ్యక్షుడు ప్రహ్లాద స్వామి ఆధ్వర్యంలో కౌతాళం మండల వైసీపీ కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు దీక్షలో పాల్గొన్నారు. దీక్షకు మంత్రాలయం మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య సంఘీభావం తెలిపారు.

## నియోజకవర్గంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 08: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ నెంబరు మామిడి గోవిందరావు శనివారం నియోజవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పాతపట్నం మండలం కాగువాడ గ్రామానికి



చెందిన బుగత జోగారావు (కాములు మేస్త్రి) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అలాగే జోగారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాతపట్నం మండలం బడ్డుమరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పొట్నూరు గజపతి మృతి చెందిన విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. తామర గ్రామానికి చెందిన రాడ రామ్మూర్తి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హిరమండలం మండలం కల్లట గ్రామానికి చెందిన ఇప్పిలి విజయలక్ష్మి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని వారి స్వగ్రామానికి వెళ్లి వారి కుటంభసభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు స్థానిక నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల పార్కింగ్ స్థలం సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 08: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆటో యూనియన్ సోదరుల సమస్యను పరిష్కరించారు. శనివారం పాతపట్నం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన “ప్రజా దర్బార్” కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆటో యూనియన్ లతో మాట్లాడి వారి యొక్క సమస్యను స్థానిక నాయకులకు, అధికారులకు తెలియజేసి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.... గతంలో ఆటో డ్రైవర్ల యూనియన్లకు అడిగే నాథుడే లేడని, నేడు మా సమస్యను ఎమ్మెల్యే సమస్యగా భావించి పరిష్కరించినందుకు ఎమ్మెల్యే ఎంజీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించగా 35 వినతి పత్రాలు ప్రజల వద్ద నుండి వచ్చేయని తెలియజేశారు. ప్రధానంగా రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు, వృద్ధులు,వికలాంగులు, వితంతువుల, వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశాను.

# “కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేత”











నందవరం(సోమలగూడూరు)శివసూర్య,ఆగస్టు 8:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాసేవా దృక్పథంతో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువత, విద్యాభివృద్ధికి అంకితమైన కృషితో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 45 రోజుల “ఇంటింటా తెలుగుదేశం” కార్యక్రమం విజయవంతంగా ముందుకు కొనసాగిస్తున్న జి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా నందవరం మండల పరిధిలోని సోముల గూడూరు గ్రామంలో శనివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రామలింగారెడ్డి, కె వెంకటరామిరెడ్డి, చంద్ర, కడియాల పెద్దయ్య, తెలుగు వీరేష్, మునుస్వామి బూత్ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. రాత్రిపూట వీధిలైట్లు సరిగా వెలగకపోవడంతో ఆడవారు, పిల్లలు బయటకు రావడానికి భయపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయాలు గురించి విన్నవించారు.ప్రజల సమస్యలను సానుకూలంగా స్పందించిన జి వెంకటరామిరెడ్డి, వెంటనే సంబంధిత పంచాయతీ అధికారులతో మాట్లాడి వీధిలైట్లు సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, కూటమి ప్రభుత్వ ధ్యేయం అభివృద్ధి -- సంక్షేమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పి ఎ సి ఎస్ అధ్యక్షులు--“సలాన”



మెళియాపుట్టి , శివ సూర్య ఆగస్టు 08: మెళియాపుట్టి మండలంలో కోసమాల పిఏసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. శనివారం మండలంలో నడసంద్ర, వసుంధర, మెళియాపుట్టి, పెద్ద లక్ష్మీపురం, గంగరాజుపురం గ్రామాలలో పర్యటించి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ



పథకాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఆటో డ్రైవర్ల సేవలో వేట 15 వేల రూపాయలు ఆర్థిక భరోసా, అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు ఏట 20 వేల రూపాయలు, రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు ద్వారా పేదలకు ఐదు రూపాయలకే భోజన పథకం, పేదలకు ఐదు లక్షల ఇల్లు, పంపిణి సిద్ధంగా మరో ఐదు లక్షలు ఇల్లు, గీత కార్మికులకు మద్యం షాపులు, ఎన్టీఆర్ వైద్య సేవలతో పేదలకు ఉచిత వైద్య సేవలు, సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక సహాయం, మత్సకారుల సేవలో ఏట 20వేల రూపాయలు అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, బూర్ల లలిత కుమారి, వాకాడ గంగ రత్నం, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పలాస రైల్వే గ్రౌండ్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

---ఆదివాసులకు పిలుపునిచ్చిన

డి ఎల్ ఓ అధ్యక్షులు సవర కుమార్



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 08:ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 9న పలాస రైల్వే గ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీకాకుళం జిల్లా డిల్ఓ అధ్యక్షులు సవర కుమార్ తెలిపారు.రాష్ట్రం, శ్రీకాకుళం జిల్లా, వివిధ మండలాలు, గ్రామాల నలుమూలల నుంచి ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కులు, రాజ్యాంగ పరిరక్షణలు, భూమి––అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ ఆదివాసీ సమాజం ఐక్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.“ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలి. గిరిజనుల సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా స్పందించి సకాలంలో పరిష్కరించాలి” అని సవర కుమార్ అన్నారు. రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామం అనే తేడాలు లేకుండా ప్రతి ఆదివాసీ కుటుంబం కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. యువత, మహిళలు, విద్యార్థులు, రైతులు, కూలీలు, ఉద్యోగులు, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, మేధావులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదివాసీ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.“మన భూమి, మన అడవి, మన సంస్కృతి, మన భవిష్యత్ తరాల హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసీ సమాజం ఒక్కటిగా ముందుకు సాగాలని సూచించారు.పలాస కార్యక్రమం ద్వారా ఆదివాసీ ఐక్యత, చైతన్యానికి బలమైన సందేశం ప్రభుత్వానికి వెళ్లాలి” అని ఆయన అన్నారు.

## తుపత్రాలలో మార్మోగిన శ్రీరామ నామం భక్తిశ్రద్ధలతో సత్సంగ ఆధ్యాత్మిక చైతన్యం



ఐజ, శివసూర్య ఆగస్టు 8 : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం తుపత్రాల గ్రామంలో చిన్న జీయర్ స్వామివారి ఆధ్వర్యంలో శ్రీరామజయం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరామ నామస్మరణతో తుపత్రాల గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.ఈ సందర్భంగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు సత్సంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామ నామస్మరణ, భగవంతుని ఆరాధన ద్వారా మనిషిలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని ఆయన వివరించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని శ్రీరామ నామాన్ని స్మరించారు.లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు నిర్వహించారు. భక్తి, ఆధ్యాత్మికతతో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, విష్ణు, రమేష్, రఘు, శంకర్ గౌడ్,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో ఇసుక అక్రమ రవాణా - ట్రాక్టర్‌కు 10 వేల ఫైన్



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 8:మంత్రాలయం తుంగభద్ర నది నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను మండల అధికారులు పట్టుకున్నారు.చిలకలదోన గ్రామానికి చెందిన వీరేష్ ట్రాక్టర్‌పై రెవెన్యూ అధికారులు దాడి చేసి 10 వేల రూపాయల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో రమాదేవి మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని,పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సందడి -- 88వ హనుమాన్ చాలీసా నామస్మరణతో మార్మోగిన తాయమ్మ దేవాలయం



అలంపూర్,శివసూర్య ఆగస్టు 8 :జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ ఆవరణలోని శ్రీలేఖ కిరాణం సమీపంలో గల శ్రీ గురు ఓంకార పీఠం స్థల దేవత తాయమ్మ దేవాలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో 88వ హనుమాన్ చాలీసా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు, హనుమాన్ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. “జై శ్రీరామ.. జై హనుమాన్” నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ.. భగవంతుని నామస్మరణే మానవ జీవితానికి ఆధ్యాత్మిక బలాన్ని అందిస్తుందని, హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా భక్తుల్లో ధైర్యం, భక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. నిరంతరం భగవన్నామస్మరణ చేస్తూ ధర్మబద్ధమైన జీవనాన్ని కొనసాగించాలని భక్తులకు సూచించారు.వికాస తరంగిణి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం అభినందనీయమని భక్తులు పేర్కొన్నారు. వరుసగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో భజన భక్తులు శ్రీనివాస్ రెడ్డి, బత్తలయ్య, ఎర్రన్న, చిన్న ఆంజనేయులు, ఈశ్వరయ్య స్వామి తదితరులు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం, భజనల్లో పాల్గొన్నారు.

## గుంటి రంగనాథ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక శోభమంగళ స్నానాలతో మార్మోగిన ఆలయం



గద్వాల,శివసూర్య ఆగస్టు 8 :జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ 6వ వార్డులోని గుంటి రంగనాథ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. గుంటి రంగనాథ స్వామి, శివరూప ఆంజనేయ స్వామి, సీతారామాంజనేయ స్వామివార్లకు ఆలయ కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మంగళ స్నాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమాన్ని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు, మంగళ స్నానాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో నిండిపోయింది. భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ దేవాలయాలు ధర్మానికి, సంస్కృతికి నిలయాలని, ప్రతి ఒక్కరూ నిత్యం భగవన్నామస్మరణతో ఆధ్యాత్మిక జీవనాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విష్ణు, రమేష్, సరస్వతి, శంకర్, పెద్ద ఈశ్వరయ్యతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేద పండితుడు సత్యప్రకాశ్ స్వామీజీనీ సన్మానించిన జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య ఆగస్టు 8 : జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి చెందిన వేద పండితులు సత్యప్రకాశ్ స్వామీజీని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, పూలమాలతో సన్మానించి వేద పండితుల సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ.. సమాజంలో ఆధ్యాత్మికత, ధార్మిక చైతన్యం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. లోకకల్యాణం, లోకక్షేమం కోసం ప్రజలకు ఉపయోగపడే ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సత్యప్రకాశ్ స్వామీజీని కోరారు.వేద పండితులు, అర్చకులు, ఆధ్యాత్మికవేత్తలు సమాజానికి మార్గదర్శకులుగా నిలిచి ధర్మాన్ని, సనాతన సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మిక భావాలతో కొనసాగింది.

## కొత్త రుచులతో కర్నూల్లో నగరంలో చాట్ పుచ్కాప్రారంభం

– నంద్యాల రోడ్డు.. ధనలక్ష్మి నగర్ కు అతి సమీపంలో శ్రీనివాస కాంప్లెక్స్ నందు....

– నగరంలో ఎక్కడ దొరకని పసందైన రుచులు అందుబాటులోకి...




కర్నూలు,శివసూర్య, ఆగస్టు 8:కర్నూలు నగర వాసులకు మరెక్కడా లభించని “మక్కా మగ్ “ చాట్ పుచ్కా” నందు అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వాహకులు సత్య రాజ్ తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా సత్య రాజ్ మాట్లాడుతూ స్థానిక నంద్యాల రోడ్డు.. ధనలక్ష్మి నగర్ కు అతి సమీపంలో శ్రీనివాస కాంప్లెక్స్ నందు అందరికీ అందుబాటు ధరల్లో పూర్తి శాకాహారంతో కూడిన ప్యూర్ వెజ్ “చాట్ పుచ్కా” ( బ్రేక్.. టేస్ట్.. స్మైల్) ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాము ప్రవేశపెట్టే ప్రతి వంటకం ఉత్తరప్రదేశ్ కు చెందినదని చెప్పారు.ఇక్కడ టీ.. కాఫీ మొదలు అన్ని రకాల వంటకాల రుచులు వాటికవే చాటి అన్నారు. కర్నూలు నగరవాసులు ఒక్కసారి తమ కుటుంబ సభ్యులతో కలిసి “చాట్ పుచ్కా” సందర్శించి తాము అందించే సరికొత్త రుచులను భుజిస్తే వాటి రుచి తెలుస్తుందన్నారు. చాట్ పుచ్కా స్పెషల్ రోస్ట్, పావు గార్డెన్, పిజ్జా చాట్, బాస్కెట్ చాట్, మెమోస్, గార్లిక్ బ్రెడ్, ఆఖరి పాస్తా, టార్టీల స్టఫ్ట్, మొజిటోస్, బ్రేక్ ఇన్ తీరస్ట్, అన్ని రకాల షేక్స్, మాగి ఫారెస్ట్, బర్గర్ బుక్,”చాట్ భార్ కే, పానీ పూరి, శాండ్విచ్ వంటివి అందుబాటులోకి తెచ్చినట్లు సత్య రాజ్ తెలిపారు. స్థానిక అశోక్ నగర్ కాలనీకి చెందిన యశోద మాట్లాడుతూ కుటుంబ సమేతంగా “చాట్ పుచ్కా” ను సందర్శించిన తర్వాతే వాటి విలువ తెలుస్తుంది అన్నారు. తాను కూడా తన పిల్లలతో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడ రుచిచూచిన ప్రతి ఒక్క వంటకం ప్రత్యేకత చెప్పనవసరం లేదన్నారు.




ఫ్యామిలీ ఫ్రెండ్లీ... ఎకో ఫ్రెండ్లీ కి “చాట్ పుచ్కా” కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలుస్తుందని సిరి పేర్కొన్నారు. చాట్ పుచ్కా” ప్రారంభ విషయాన్ని తెలుసుకొని తాను కూడా రావడం జరిగిందని.. పుచ్కా మగ్ “ రుచి చూశానని. కర్నూలులో మరెక్కడ ఇంతటి ప్రత్యేకత లభించదని స్పష్టం చేశారు. మరి మీరు ఎప్పుడు “చాట్ పుచ్కా” కు వచ్చి రుచి చూస్తారని చెప్పటం విశేషం.

## శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు




ఆగస్టు 08తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం సంప్రదాయ అలంకరణలతో కళకళలాడగా, విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని తెలంగాణ గొప్ప సంస్కృతిని ప్రతిబింబించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి , అకడమిక్ డైరెక్టర్లు సింహాచలం , మహిపాల్ రెడ్డి , ప్రిన్సిపల్ హరిప్రియ , వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ , గీతాంజలి రోబోటిక్ కరెస్పాండెంట్ కిషోర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించిన అనంతరం విద్యార్థులు తెలంగాణ జానపద నృత్యాలు, జానపద గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం భక్తి, సంస్కృతి, ఆనందంతో కళకళలాడింది.ఈ సందర్భంగా చైర్మన్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ "విద్యతో పాటు భారతీయ సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో విలువలు, దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని బోనాల పండుగను ఘన విజయవంతం చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే దిశగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించిన ఈ బోనాల వేడుక అందరి ప్రశంసలను అందుకుంది.

## మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ బీజేపీ అధ్యక్షుడిగా గిరివర్ధన్ రెడ్డి నియామకం

**నూతన అధ్యక్షుడికి కంచి మహేందర్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు**



ఆగస్టు 08భారతీయ జనతా పార్టీ మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా గిరివర్ధన్ రెడ్డి నియమితులైన సందర్భంగా ఆయన నివాసంలో అభినందన కార్యక్రమం జరిగింది. బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు గిరివర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. పార్టీ కండువా కప్పి సత్కరించి, ఆయన నాయకత్వంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో నూతన అధ్యక్షుడి నాయకత్వం కీలకంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రజా సమస్యలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గిరివర్ధన్ రెడ్డి నాయకత్వంలో పార్టీకి మరింత ఉత్సాహం, కొత్త దిశ లభిస్తుందని బీజేపీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశాయి. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్‌తో పాటు డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు పరస్పరం చర్చించుకున్నారు.పార్టీ బలోపేతమే లక్ష్యంనూతన బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్ రెడ్డికి పార్టీ శ్రేణుల నుంచి వెల్లువెత్తిన అభినందనలు బీజేపీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ పరిధిలో పార్టీని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గాజులరామరంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్‌లో ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు**



కుత్బుల్లాపూర్ ఆగస్టు 08అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న జయంతి వేడుకలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. గాజులరామారం చౌరస్తాలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న ధైర్యం, ప్రజాసేవా స్ఫూర్తి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజల కోసం పోరాడిన మహనీయుడి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, వచ్చే జయంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని నాయకులు తెలిపారు. పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దుర్గయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు వాసుదేవ్ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్, కోశాధికారి శ్రీధర్ ముదిరాజ్, బీజేపీ నాయకులు సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, రాష్ట్ర యువజన ముదిరాజ్ సంఘం నాయకులు, జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, జర్నలిస్ట్ సంఘ నాయకులు బక్కని.పాండురంగం ముదిరాజ్, దేవేందర్‌నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, మహావీర్ ముదిరాజ్, శివ ముదిరాజ్, శివకుమార్, గోపాల్ ముదిరాజ్, సాకేత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.ద

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**టీడబ్ల్యూజేఎఫ్ పటాన్ చెరు డివిజన్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డికి బీజేపీ నాయకుల సన్మానం**



ఆగస్టు 08తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పటాన్ చెరు డివిజన్ ఉపాధ్యక్షుడిగా నవభూమి పత్రిక విలేకరి నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం బొల్లారం డివిజన్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు టీ. రవీందర్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, శ్రీకాంత్‌చారి నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై కూడా నిరంతరం స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. టీడబ్ల్యూజేఎఫ్‌లో బాధ్యతలు చేపట్టిన నరసింహారెడ్డి రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులతో పాటు స్థానికులు రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధిపై విస్తృత ప్రచారం. ఎమ్మెల్యే శిరీషాదేవి



రాజవొమ్మంగి, ఆగష్టు 8 ప్రజా స్వామ్య బద్దంగా పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయంగా సాగుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం లబ్బర్తి, సీతారామపురం గ్రామాల్లో శనివారం ఎపి ఐజిసి డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో రెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఎన్డీయే కూటమి పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆయా గ్రామాల్లో ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలో ఆర్థిక సంక్షోభాలు ఉన్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై క్షుణ్ణంగా వివరించారు. గత పాలకులు దిక్కుముక్కు లేని రాష్ట్రంగా అధిగతి పాల్జేసిన రాష్ట్రాన్ని దేశం గర్వించేలా అమరావతిని ఎకనామిక్ రీజియన్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంతమన్నారు. గతంలో రైతుల పాసు పుస్తకాల పై జగన్ రెడ్డి ఫోటో ఉండటం ప్రభుత్వ భూముల విషయంలో కూడా అనాలోచిత ఏకపక్ష నిర్ణయాలు తో రైతులను తీవ్ర క్షోభకు గురిచేస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు . అలాగే మేనిఫెస్టోలో ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు . మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు పేర్కొన్నారు. 269 అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేసి రూ;5/- లకే భోజనం అందిస్తున్న చరిత్ర మన కూటమి ప్రభుత్వానిదన్నారు. గతంప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి లక్షలాది మంది కడుపు కొట్టినట్లు పేర్కొన్నారు. అలాంటి విధానాన్ని స్వస్తి చెప్పి లక్షలాది మందికి ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం మనదే అన్నారు. గృహిణులకు సంవత్సరానికి దీపం పథకం ద్వారా 3 గ్యాస్ సిలిండర్ లు రాయితీల పై అందిస్తున్నట్లు చైతన్యం చేశారు. గత ప్రభుత్వం అమ్మవడి పథకం పేరుతో ఒక ఇంట్లో చదువుకునే అందరికీ అమలు చేస్తామన్న జగన్ కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కుటుంబంలో అందరి పిల్లలకు తల్లికి వందనం పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేనేతలకు, నాయి బ్రాహ్మణులకు ఉచితం విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతన్న కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, వగైరా అవసరమైన ఎరువులు సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అంద జేస్తున్నామన్నారు. అలాగే రైతులకు వారి వ్యవసాయ పనులు పెట్టుబడులకు అందజేసే అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం ద్వారా ఎలాంటి తారతమ్యం లేకుండా నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ మొత్తంలో విడతల వారీగా నిధులు వారి బ్యాంకు ఖాతాలకు జమచేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇవే కాకుండా అభివృద్ధిని కూడా పారదర్శకంగా అత్యంత వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తున్న విధానాలపై ఇంటింటికీ వెళ్లి చైతన్యం చేశారు. అలాగే సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి ఆయా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ సేవలో భాగంగా రూ;15000/- లు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఏ ఒక్క లబ్ధిదారు కూడా పథకాలకు దూరం కాకుండా ఆయా శాఖల అధికారులు అర్హులైన వారి జాబితా సిద్ధంచేసి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఇప్పటికే 5 లక్షల గృహాలు పేదలకుఅందించామన్నారు. మత్స్య కారుల సేవలో భాగంగా ఏటారూ;20,000/- లు అందిస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రాయితీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 31 లక్షల ప్రయాణాలు కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే ఆయా పథకాల్లో ఎక్కడ ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అమలు చేసే బాధ్యతను తీసుకున్నట్లు స్పష్టం చేశారు. పలు సమస్యలపై ఆమెకు వినతులు రాగా స్పందించిన ఆమె ఆయా శాఖల అధికార యంత్రాంగానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, తెదేపా నాయకులు గణజాల తాతారావు,ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సూరిశెట్టి సురేష్, తేజ, గొర్లె సీతాంబరం,వెంకటరమణ, గిడుతూరు శ్రీను, లోకరపు సత్తిబాబు, జీరెడ్డి రాంబాబు, గణేషుల పెద్దిరాజు, పెట్ల అప్పలరాజు, మానవ అప్పారావు, లోకరపు శివ పార్వతి, బత్తిన రాజేశ్వరి, వాడపల్లి అమ్మాజీ పలువురు కూటమి నేతలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు కూటమి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కాంగ్రెస్ ఆదరణ రోజురోజుకూ పెరుగుతోంది. రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం కాయం వరంగల్ ఎంపీ కడియం కావ్య



హసన్ మండలం ఆగస్టు 8దేశంలో కాంగ్రెస్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ భూస్థాపితం కావడం ఖాయమని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యమని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ, పట్టణ, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవానికి శనివారం వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, రాహుల్‌గాంధీ ప్రతి అంశంపై చివరి వరకు పోరాటం చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆయనను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.పేద విద్యార్థుల కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్‌గాంధీ అని అన్నారు. పేపర్ లీకేజీల వంటి సమస్యలపై పోరాటం చేస్తూ ప్రతిపక్షాలను, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు.పార్లమెంట్‌లో కీలకమైన బిల్లులను మ్యాగీ నూడిల్స్‌లా రెండు మూడు నిమిషాల్లోనే ఆమోదిస్తున్నారని కడియం కావ్య విమర్శించారు. బిల్లులపై ఎంపీల అభిప్రాయాలను, ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీజేపీ తమ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించిన బిల్లులను దేశంపైన, దేశ ప్రజలపైన రుద్దే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.డీలిమిటేషన్ ప్రక్రియను తీసుకురావడం వెనుక బీజేపీ ముందస్తు రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశం ఉందని ఎంపీ ఆరోపించారు అయితే ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును ఎవరూ ప్రభావితం చేయలేరని అన్నారు.ఎంత పెద్ద పాము అయినా చలిచీమల చేతిలో చనిపోయినట్లే ప్రజల చేతిలో బీజేపీ కూలడం ఖాయమని వ్యాఖ్యానించారు.దేశంలో కాంగ్రెస్‌కు ఆదరణ క్రమంగా పెరుగుతోందని, రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్‌కు మరింత మద్దతు ఇవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు,బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలని ఎప్పటికప్పుడు



ప్రయత్నిస్తున్నాయని ఎంపీ ఆరోపించారు.అందువల్ల ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన బాధ్యత ఉందన్నారు.గ్రూపు రాజకీయాలకు తావులేకుండా కాంగ్రెస్ జెండాను ఎగురవేయడమే ప్రతి ఒక్కరి ప్రధాన లక్ష్యం కావాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం ఉంటుందన్నారుముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక అభిమానంతో వరంగల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సుమారు 6,500 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పాలనపై విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారుజనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ధన్వంతి సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఎంపీ ప్రశంసించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పార్టీ జిల్లా, పట్టణ, మండల, అనుబంధ సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని కోరారురానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీకి ఒక సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. వ్యక్తిగత విభేదాలు, గ్రూపు రాజకీయాలను పక్కనపెట్టి కాంగ్రెస్ జెండా, పార్టీ విజయం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సూచించారు.ఈ కార్యక్రమంలో సభా ధ్యక్షురాలు - డిసిసి ప్రెసిడెంట్ లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, వై టి డి ఏ బోర్డు మెంబర్ లక్ష్మీనారాయణ నాయక్, జనగామ మున్సిపల్ చైర్మన్ బాలమణి, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ వినయ్, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, డిసిసి కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ట్రెజరర్, అధికార ప్రతినిధులు, కార్యదర్శిలు, ఎగ్జిక్యూటివ్ ఈసీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలు అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయల దండుకున్న మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలి

**రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగ నడుస్తుంది ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయి పు**



రేపల్లె ఆగస్టు 8 రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెన్నుపోట్లకు అక్రమ కేసులు బనాయింపుకు తెరలైపోయింది అనడంలో ఎటువంటి సందేహం లేదని మాజీ మంత్రి మెరుగు నాగార్జున అన్నారు. శనివారంవైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి ఆవరణలో డీఎస్సీ అక్రమాలపై ధర్నా కార్యక్రమం మూడో రోజుకు చేరింది ఈ సందర్భంగా మెరుగు నాగార్జున మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా తన భావాలను వ్యక్తం చేసుకునే అవకాశం ఉందని కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బరాయించటం పరిపాటిగా మారిందన్నారు. వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పీట నాగమోహన్ కృష్ణ శాంతియుతంగా తాలూకా ఆఫీసు ఎదుట ధర్నా చేస్తుంటే పోలీసులు అత్యుత్సాహంతో ఈ ప్రాంతంలో ధర్నా చేయడానికి వీలు లేదని బలవంతంగా వైఎస్ఆర్సిపి నాయకులను బలవంతంగా లాక్కు వెళ్లి పోలీస్ స్టేషన్లో ఉంచి మూడు గంటల పాటు నిర్బంధించడం దారుణం అన్నారు అదేవిధంగా విజయవాడలో మాజీ శాసనసభ్యులు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మల్లాది విష్ణు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా డీఎస్సీ అక్రమాలపై ధర్నా చేస్తుంటే కూటమి నాయకులు, కార్యకర్తలు మల్లాది విష్ణు పై కోడిగుడ్లు టమాటాలు విసరడంతోపాటు బాటిళ్లలో మూత్రం పోసి ఆ మూత్రాన్ని కూడా మల్లాది విష్ణుపై విసరడం దుర్మార్గం చర్యని ఆయన అన్నారు దీనికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం చెప్పాలని తక్షణమే నారా లోకేష్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అబద్దాలతో ప్రజలు మోసం చేయడంతో మొదటి స్థానంలో నిలిచారని ఆయన అన్నారు గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి డీఎస్సీ ప్రకటన చేయిస్తే వెంటనే చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి డీఎస్సీని నిలుపుదల చేసిన విషయం ప్రజలకు తెలిసిన అన్నారు రైతుల సంక్షేమం కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 13500 రూపాయలు సాగు కోసం అందజేస్తే కూటమి ప్రభుత్వం మేము అంతకన్నా ఎక్కువ ఇస్తామని మాయ మాటలు చెప్పి రైతులను నట్టేట ముంచిందన్నారు నేటి వరకు కనీసం సాగు చేసుకోవడానికి నీళ్లు కూడా ఇవ్వటం లేదని తెలియజేశారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో పారదర్శకంగా నిబద్దతతో లక్షలాది ఉద్యోగాలు అర్హులకు ఇస్తే నేడు కూటమి నాయకులు ఉపాధ్యాయ పోస్టులకు 30 నుండి 40 లక్షల వరకు వసూలు చేసి ఉద్యోగాలు ఇచ్చి అక్రమాలు పాల్పడ్డారని దీనిపై సీబీఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అక్రమాలు అరెస్టులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని తెలియజేశారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపై అక్రమం కేసులు బనాయిస్తున్నారు. రేపల్లెలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులను ఈడ్చుకొని వెళ్లి పోలీస్స్టేషన్లో పుట్టిన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు . గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2029 లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అప్పుడు కూటమిలో ఉన్న నాయకులు ఎటు వెళ్ళాలో దిక్కుతోచని పరిస్థితులకు వెళ్తారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు చిత్రాల ఓబేదు చిమట బాలాజీ సముద్రాల ప్రభు కిరణ్ ఆల రాజ్ పాల్ యార్లగడ్డ మదన్మోహన్ లియాకత్ భాష షేక్ అబ్దుల్ కుద్దూస్ రాంబాబు మేడికొండ అనిల్ వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బోనాల పండుగను

## ప్రశాంతంగా జరుపుకోవాలి ఎస్ హెచ్ ఓ సుధీర్ కుమార్



ఆగస్టు 08ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఆదివారం నిర్వహించనున్న బోనాల పండుగను ప్రజలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సుధీర్ కుమార్ కోరారు.బోనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చివరగా ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎస్ హెచ్ ఓ సుధీర్ కుమార్ కోరారు.సుధీర్ కుమార్స్టేషన్ హౌస్ ఆఫీసర్ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ ఐడీఏ బొల్లారం పరిధిలో ఆదివారం జరగనున్న బోనాల పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ హెచ్ ఓ సుధీర్ కుమార్ కోరారు. భద్రతా ఏర్పాట్లు పూర్తయ్యాయి. డీజేలపై నిబంధనలు తప్పనిసరి. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సౌమ్యనాథ సేవ అన్నదాన ట్రస్టుకు విరాళం



నందలూరు, ఆగస్టు 8కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన పథకమునకు శనివారం శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్న సతీమణి కీర్తిశేషులు లక్ష్మీదేవి జ్ఞాపకార్థం వారి కుమారుడు చక్రాల సాయినాథ్, కుమార్తెలు మాధవి ,స్వరూప, సౌజన్యలు 101116/- (ఒక లక్ష వెయ్యి నూట పదహార్లు రూపాయలు) విరాళము ట్రస్ట్ అధ్యక్షులు ఎద్దుల సుబ్బరాయుడు కి అందజేశారు. ఈ సందర్భంగా యద్దల సుబ్బరాయుడు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రస్తుతం వారానికి శని, ఆదివారాలలో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో నిత్యాన్న దాన పథకం కోసం కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ట్రస్ట్ కు విరాళ మందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోహన్ కుమార్, వంశీకృష్ణ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## : శ్రీ సౌమ్యనాథ స్వామి సన్నిధిలో ఐఏఎస్ అధికారి శ్రీనివాస రావు

నందలూరు, ఆగస్టు 8 కడప జిల్లాలో చారిత్రాత్మక, సుప్రసిద్ధ దేవాలయమైన నందలూరులోని శ్రీ



సౌమ్యనాథ స్వామి ఆలయాన్ని శనివారం సమగ్ర శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు ఐఏఎస్ దంపతులు దర్శించుకున్నారు.ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు సునీల్ కుమార్ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు కోరితే తీర్చే సౌమ్యనాథుడిగా వెలుగొందుతున్న శ్రీ సౌమ్యనాథస్వామి ని దర్శించుకోవడం అదృష్టముగా భావిస్తున్నానని అన్నారు. ఆయనతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్, సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనురాధ, ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ బ్రహ్మయ్య స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్, నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, ఉపాధ్యాయులు లీలా కృష్ణయ్య, మహేశ్వర బాబు, పెంచలయ్య, పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడి దారులకు కట్టబెడుతున్న బీజేపీ ప్రభుత్వం...

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే సిపిఐ ప్రచార జాత..

సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి...



చిగురుమామిడి/మూడు దఫాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగిస్తుందని,ఈ విధానాలకు ప్రధాన కారణం ప్రధాని నరేంద్ర మోడీ కారణమని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సిపిఐ ప్రచార జాతా నేడు చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి,ఉల్లంపల్లి,కొండాపూర్,నవాబుపేట,సుందరగిరి గ్రామాల్లో పర్యటించింది.వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలకు మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు.జాతాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని,ఎన్నికలకు ముందు దేశ అభివృద్ధి,ఉపాధి అవకాశాలు,ప్రజా సంక్షేమం, సుపరిపాలన అందిస్తామని వాగ్దానం చేసినప్పటికీ ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు పరచడం లేదని ఆరోపించారు.నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరల బారాన్ని ప్రజలపై వేస్తుందని,దేశంలో ద్రవ్యోల్బణం కూడా ప్రజలపై మోయలేని భారంగా మారుతుందని,పెరుగుతున్న ధరలకనుగుణంగా ప్రజల ఆదాయం పెరగడం లేదని, రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోవడం మూలంగా



యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారని,వారి భవిష్యత్తు అనిచ్చితితో మిగిలిపోతుందనే భయాందోళనకు గురవుతున్నారన్నారు.రైతులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తే దేశవ్యాప్తంగా రైతులు తీవ్ర ఆందోళన నిర్వహించారని,చివరకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గిందని, ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోడీ రైతులకు కనీస మద్దతు ధర చట్టం తెస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని, మహిళా రిజర్వేషన్ ను తక్షణమే అమలు చేయాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని,ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ జాతాలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, పొనగంటి కేదారి,మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, జాతా కోఆర్డినేటర్ లు గూడెం లక్ష్మీ, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,అందె చిన్నస్వామి,తేరాల సత్యనారాయణ,ముద్రకోల రాజయ్య,మావురపు రాజు,మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ,బీర్ల పద్మ,కొట్టె అంజలి,రంజిత్,ముల్కనూర్ ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్ గౌడ్,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు అందె సంపత్, ఎం.డి ఉస్మాన్ పాషా,రామస్వామి,శ్రీనివాస్,రాజు,అంజయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

## పీచుపల్లిలో నూతన రేషన్ షాపు ప్రారంభం..




చిగురుమామిడిమండల పరిధిలోని పీచుపల్లి గ్రామంలో నూతన రేషన్ షాపును శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతన రేషన్ డీలర్గా బాధ్యతలు స్వీకరించిన దెంచనోజు సాహితికి గ్రామప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,గ్రామీణ ప్రాంత ప్రజలకు రేషన్ సరుకులు సకాలంలో,పారదర్శకంగా అందేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీచు సత్యనారాయణరెడ్డి,ఉపసర్పంచ్ దెంచనోజు సదానందచారి,వార్డ్ మెంబర్ నేరెళ్ల వసంత,మాజీ ఉపసర్పంచ్ గడ్డం ఎల్లారెడ్డి, అంగన్వాడీ టీచర్ శ్రీలత,బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి మల్లారెడ్డి, తాడ నారాయణరెడ్డి, గడ్డం జగ్గారెడ్డి, గడ్డం శ్రీకాంత్ రెడ్డి, సింగిరెడ్డి రాజు, నేరెళ్ల శంకర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పీచు మల్లారెడ్డి,కూరెళ్ళ కిషోర్, మహంకాళి రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం

25 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం



నందలూరు, ఆగస్టు 8 మండల పరిధిలోని నల్లతిమ్మయ్యగారిపల్లి (ఎల్ఎం.పురం )ప్రాంతంలో నూతనంగా 25 లక్షల రూపాయలతో చేపడుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు శ్రీకారం చుట్టారు. శనివారం రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిని ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగుతోందన్నారు. రాబోయే 30 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం కొనసాగితే ఆంధ్రప్రదేశ్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రపంచ పటంలో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని శ్రీనివాసరాజు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు రహదారుల నిర్మాణం, మరమ్మతులు, అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గడికోట వెంకటసుబ్బారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు, కో ఆప్షన్ మాజీ సభ్యులు షబ్బీర్ అహమ్మద్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాజీ ఎంపిటిసి మాడపూరి శ్రీరాములు,ఆకుల చలపతి, స్థానిక జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యేకు ఘన స్వాగతం...!!



ఆగస్టు 08 :వికారాబాద్ జిల్లా.అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకున్న ఎమ్మెల్యేను మండల పార్టీ అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు,కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి పర్యటన విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చినందుకు నాయకులు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య రాకతో మండల నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి, పీఏ సీఎస్ చైర్మన్ పోలీస్ రామిరెడ్డి, నాయకులు,మల్లారెడ్డి, నాగిరెడ్డి,ఆనంద్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఖదీర్, గంజాయి రాములు,ప్రభాకర్,జగన్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జాతి అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం.

నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేసిన జిల్లా నాయకులు.

ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడిగా ఎన్. శేఖర్ మాదిగ.



ఆగస్టు 08 :వికారాబాద్ జిల్లా. ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. శనివారం మండల ఇన్చార్జి దాసరి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ ఎన్నికల సమావేశానికి ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇన్చార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, జిల్లా నాయకులు గుట్టకింది రవి మాదిగ, చిట్టిగిద్ద కృష్ణయ్య మాదిగ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా ఎన్. శేఖర్ మాదిగ, అధికార ప్రతినిధిగా కె. శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఎం. నర్సింలు మాదిగ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం. శివ మాదిగ, పి. నర్సింలు మాదిగ, మేకల శ్రీనివాస్ మాదిగ, కోశాధికారిగా బి. పరమేశ్ మాదిగను నియమించారు. కార్యదర్శులుగా ఎం. పరమేశ్ మాదిగ, డి. మహేందర్ మాదిగ, జి. పరమేష్ మాదిగ, సహాయ కార్యదర్శులుగా డి. ఉశయ్య మాదిగ, జి. రమేష్ మాదిగ, ఎం. శ్రీనివాస్ మాదిగ, తరుణ్ మాదిగ, ఎన్. ప్రభాకర్, నరేష్ మాదిగలను నియమించారు. గౌరవ సలహాదారులుగా చంద్రయ్య మాదిగ, బుచ్చయ్య మాదిగ, నర్సింలు మాదిగ, కామిని గోపాల్ మాదిగ, ప్రకాష్ మాదిగలను నియమించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు రావాల్సిన ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 32 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమం చేస్తున్నారని తెలిపారు.జాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగుతున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని, వికారాబాద్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్ 9న నిర్వహించనున్న చలో వరంగల్ ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రవికుమార్ మాదిగ, చిట్టిగిద్ద కృష్ణన్న మాదిగ, నర్సింలు మాదిగ, పరమానందం, రత్నం మాదిగ, దేవయ్య మాదిగ, రామచందర్ మాదిగ, శివ మాదిగతో పాటు వివిధ గ్రామాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నో ఏండ్ల కల నెరవేరిన వేల..

నవాబుపేట్ నుండి పొట్లపల్లి రహదారి కోసం రెండు కోట్ల ముప్పై లక్షలు మంజూరు చేసిన మంత్రి

పొన్నం గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అన్న సర్పంచ్

మంత్రికి ధన్యవాదాలు తెలిపిన గ్రామాధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పాలక వర్గం



చిగురుమామిడిగ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు కాబట్టి గాంధీ గారు దేశం అభివృద్ధి గ్రామాల అభివృద్ధి పైననే ఆధారపడి ఉంది అని అన్నారు . అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం లో కి వచ్చిన తర్వాత గ్రామాలను పల్లెలను శెర వేగంగా అభివృద్ధి చేస్తుంది అందులో భాగంగానే ఎన్నో ఏండ్లుగా రహదారికి నోచుకోక రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకోసం ,నవాబుపేట్ నుండి పొట్లపల్లి గ్రామానికి రహదారి నిర్మాణం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ రెండు కోట్ల ముప్పై లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల గ్రామ సర్పంచ్ శ్రీమతి గుళ్ళ రజిత రాజు, గ్రామధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి మరియు పాలక వర్గం , ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. పొట్ల పల్లి గ్రామానికి వెళ్ళాలంటే నల్లేరు మీద నడకల ఉండేది అని వర్షం కురిస్తే దారంతా బురదమయం అయ్యేదని మంత్రి గారి చొరవతో రహదారి నిర్మాణం జరగబోవటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, రాత్రిళ్ళు వ్యవసాయ బావులదగ్గరికి వెళ్లాలంటే బురదగుంటల నుండి వెళ్ళాల్సి వస్తుంది అని ఇక పైన తమకు ఆ కష్టాలు దూరం అవుతున్నాయని అన్నారు. బాటసారులకు రైతులకు రహదారి నిర్మాణం జరిగితే కష్టాలు దూరం అవుతాయని సర్పంచ్ అన్నారు , పొట్లపల్లి నుండి హుస్నాబాద్ కి కూడా దూరం తగ్గనున్నట్లు వారు వెల్లడించారు .గ్రామాధ్యక్షుడు ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ఎన్నికల సమయం లో మంత్రి గారికి ఈ రోడ్డు గూర్చి విన్నవించడం జరిగింది అని . ఇప్పుడు మాత్ర గారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగింది అని , అందుకుగాను గ్రామ ప్రజల తరుపున గ్రామ రైతుల తరపున మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు .అలాగే గ్రామంలో 90 శాతం సి సి రోడ్లు కూడా పూర్తి అయ్యాయని ,ప్రతి వీధికి వీధి దీపాలు కూడా వేలుగుతున్నాయని, గ్రామం అవతల ఉన్న వాగులోని త్రాగునీటి భావినీ నీటిన పైప్ లైన్ నిర్మించి గ్రామంలో నీటి సమస్య లేకుండా ఇంటింటికి నల్లా నీరు అందించడం కోసం సర్పంచ్ కృషి చేశారని, కచ్చితంగా నవాబుపేట్ గ్రామాన్ని మంత్రి గారి సహకారం తో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని ఆయన అన్నారు.కాగా గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ సహాయ సహకారాలు తగు సలహాలు సూచనలు అందించాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమం లో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అందే సురేష్ , వార్డు మెంబర్ రాణప్రతప్ నాయకులు కూతురు రవీందర్ రెడ్డి. ,ఠాగూర్ దిలీప్, మ్యాకల రాజేందర్ , గుళ్ళ రాజు పాల్గొన్నారు

## బొమ్మనపల్లి విస్డం హైస్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ సంబరాలు...




చిగురుమామిడకరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని ' విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్' ఆవరణంలో ఆషాడ మాస బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ శ్రీమతి కంది సంధ్య గారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో బోనాల పండుగ జరుపుకోవడం మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, విద్యార్థులు నాణ్యమైన విద్యను నేర్చుకొని సమాజాబివృద్ధికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర.సత్యనారాయణ గారు మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో ఆషాడం వన భోజనాలు



చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ఆషాడ మాసం పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులను గుమ్లాపూర్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కి వెళ్లి దర్శనం చేసుకున్నారు.అనంతరం ఆషాడ మాసంలో జరుపుకునే వన భోజనాల గురించి పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ.. వనభోజనాలు అనేది కుటుంబ సభ్యులు స్నేహితులు లేదా విద్యార్థులు కలిసి ఆనందంగా గడిపే సాంప్రదాయం అని ఇవి మనలో ఐక్యత, స్నేహభావం ,సహకారం మరియు ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందిస్తాయని పిల్లలకు ప్రకృతిని దగ్గర చేయడంతో పాటు అందరితో కలిసి మెలిసి ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా ముత్తు మారెమ్మ గ్రామోత్సవం



నందలూరు, ఆగస్టు 8 కడప జిల్లా నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ అరవపల్లి లో వెలసిన ముత్తు మారెమ్మ తల్లి గ్రామోత్సవం శనివారం రాత్రి అత్యంత ఘనంగా జరిగింది. మూడు రోజులపాటు కుల మతాలకు అతీతంగా జరిగే మారెమ్మ తల్లి గ్రామోత్సవం ఆలయం నుండి బస్టాండ్ కూడలి వరకు డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, భారీ ఎత్తున బాణాసంచా, కోలాటాలు, వివిధ వేషధారణలు, భజన బృందాల నడుమ గ్రామోత్సవం కొనసాగింది. భక్తులు అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో ఉదయం పండితులు బండాత్మకూరు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కుంకుమార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. రాత్రి గ్రామోత్సవం దాతలుగా సేలం అరుణ్ కుమార్, విజయలక్ష్మి, గూడువారి సుజిత్ కుమార్, రజిని లు సహకరించారు. విచిత్ర వేషధారణకు చెన్నైకి చెందిన నాగరాజు, రమాదేవి దంపతులు సహకరించారు. అత్యంత వైభవంగా జరిగే ముత్తుమహారమ్మ జాతర సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాల అలంకరణతో ఎంత అందంగా తీర్చిదిద్దారు.భక్తులకు అన్న ప్రసాద వితరణముత్తు మారమ్మ జాతర మహోత్సవాలలో భాగంగా శనివారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని అరిగే రాంప్రసాద్, శ్రీవాణి దంపతులు, వలిమి సురేష్, రాజశ్రీ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# 'సర్ 'కు నావంతు బాధ్యత వహించాను సామాజిక కార్యకర్త సయ్యద్ నదీమ్




గండిపేట్, ఆగస్టు 8 (: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓటర్ల సవరణ ప్రక్రియ ప్రారంభ దశ 150 రోజుల పాటు రాజేంద్రనగర్ సర్కిల్ డివిజన్ 121 పిఎన్టి కాలనీ, సన్ సిటీ ప్రాంతాల ప్రజలకు నా వంతు బాధ్యతగా ఎనిమరేషన్ పత్రాలను పూర్తి చేసి బి ఎల్ ఓ అధికారులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సర్ ప్రత్యేక సమగ్ర సవరణకు సహకరించినందుకు ఆయనను ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా నదీమ్ మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సహాయ సహకారాలతో ప్రజల సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా తన వంతు సహకారాన్ని అందించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ విధానాల మేరకు హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేసుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేశానని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని మరిన్ని చేపడతానని ఆయన తెలిపారు.

# అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో సిల్వర్ మెడల్ సాధించిన బడే హర్షిత..



వాజేడు,ప్రతినిధి :- ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పూసురు గ్రామానికి చెందిన బడే సాంబాశివరావు నాగమణి దంపతులకు హర్షిత,వర్షిణి అనే ఇద్దరు కవలలు.హర్షిత ప్రస్తుతం పెద్దగొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నారు.హర్షిత చిన్నప్పుడే తన తల్లిని కోల్పోయింది.చిన్నప్పటి నుంచి తండ్రి సాంబశివరావు తన పిల్లలను కష్టపడి చదివించి పోషించారు.హర్షిత,వర్షిణి ఇద్దరు చదువులోనూ మరోవైపు క్రీడల్లోనూ తమ ప్రతిభను కనబరుస్తూ జిల్లా,రాష్ట్ర స్థాయిలోనూ రాణిస్తున్నారు.కాగా శు క్రవారం హన్మకొండలో జరిగిన తెలంగాణ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్,లాంగ్ జంప్ లో హర్షిత సిల్వర్ మెడల్ పతకం సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,కోచ్,తండ్రి, గ్రామస్తులు చిన్నారిని అభినందించారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించిన పేరూరు వైద్యాధికారి భాస్కర్..



వాజేడుప్రతినిధి :- మండల కేంద్రంలో శ్రీరామనగర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బాలికలకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ, హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతతో పాటు,ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.వైద్యాధికారి మాట్లాడుతూ..వర్షాకాలంలో సాధారణంగా వచ్చే జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమల నివారణ చర్యలు పాటించడం,సురక్షితమైన నీటిని తాగడం,చేతులను సబ్బుతో శు భ్రంగా ఉంచికోవాలని జాగ్రత్తలను వివరించారు.పేరూరు ఉప కేంద్రంనికి చెందిన 20 మంది గర్భిణీలను ఆరోగ్య సిబ్బంది పరిశీలించారు పరిస్థితిని సమీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించి,తగిన సూచనలు మరియు సలహాలు అందించారు.గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం,తగు మందులు మరియు ఐరన్--ఫోలిక్ యాసిడ్ మందులు పోషకాహారం తీసుకోవడం ప్రమాద సంకేతాలను గుర్తించడం, ప్రసవం కోసం ముందస్తు ప్రణాళిక చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.గర్భిణీలు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణను కులం పేరుతో దూషించిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి -

### తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ప్రధాన సలహాదారులు డాక్టర్ ఎస్. అమరేందర్.

### ఎరుకల కులం పేరుతో దూషించిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రా కేసు నమోదు చేయాలి.



రాజేంద్రనగర్ ఆగస్టు 8 : మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణను కులం పేరుతో దూసించిన అగ్రకులానికి చెందిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ప్రధాన సలహాదారులు ఎస్. అమరేందర్ శనివారం ఓ పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎరుకల కులం పేరుతో దూసించిన అయనపై పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మంచురాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న బుడ్డా సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకం కావడం జీర్ణించుకోలేని జక్కిడి ప్రభాకర్ రెడ్డిని తను ఇష్టానుసారంగా కులం పేరుతో దూషించడంతోపాటు తన మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వాడు తక్కువ కులపోడు, అడుక్కుతినేటోడు అంటూ సంభాషించడం పరిశీలిస్తే నేను రెడ్డిని అనే కుల అహంకారం మాట్లాడినట్లు స్పష్ట మౌతుందన్నారు. స్వాతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడిచిన కుల అహంకారం ఇంకా కొనసాగడం చాలా విచారకరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలు, మతాలు, వర్గాలు సమానమే అనే ఇంకిత జ్ఞానం లేకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అతన్ని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అతనిపై చర్యలు తీసుకున్నట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత బహుజనులు ఏకమై ఆందోళన నిరసన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. బుడ్డా సత్యనారాయణ చిన్నప్పటినుండి ఎంతో కష్టపడి తన సామాజిక వర్గంతో పాటు అన్నగారిన వర్గాలకు సేవలు చేస్తూ అండగా ఉన్న ఆయనపై కులం పేరుతో దూషించడం చాలా బాధాకరమన్నారు. తమ ఎరుకల కులమే కాకుండా దళిత బహుజనులను కించపరిచినట్లేనన్నారు. డాక్టర్ ఎస్ అమరేందర్ విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళిత బహుజనులు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ఉదండాపూర్ రిజర్వాయర్ కు పర్యాటక హంగులు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషికి ప్రభుత్వ స్పందన. ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా చేర్చిన ప్రభుత్వం.



జడ్చర్ల ఆగస్ట్ 8 జడ్చర్ల నియోజకవర్గం లోని ఉదండాపూర్ రిజర్వాయర్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. 2026 మార్చి 26న తెలంగాణ శాసనసభలో జీరో సమయంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఉదండాపూర్ రిజర్వాయర్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై రాష్ట్ర యువజన అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ స్పందిస్తూ, ఉదండాపూర్ రిజర్వాయర్ ను ప్రతిపాదిత సోమశిల, అలంపూర్ ప్రత్యేక పర్యాటక ప్రాంతం ఎస్ టి ఏ లో భాగంగా చేర్చినట్లు అధికారికంగా వెల్లడించింది. అలాగే, ఈ ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పందించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ల రూపకల్పన ప్రస్తుతం కొనసాగుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రతిపాదనకు పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖల గౌరవ మంత్రి ఆమోదం కూడా లభించినట్లు పేర్కొంది. ఉదండాపూర్ రిజర్వాయర్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానికంగా పర్యాటక రంగానికి భూతం లభించడంతోపాటు, యువతకు ఉపాధి అవకాశాలు, స్థానిక ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు, జడ్చర్ల నియోజకవర్గానికి పర్యాటకంగా ప్రత్యేక గుర్తింపు లభించే అవకాశం ఉంది. ఉదండాపూర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రజల ఆకాంక్షను శాసనసభ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక పర్యాటక ప్రాంతంలో చోటు కల్పించేలా కృషిచేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవ పై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల సాగునీటి కష్టాలకు చెక్.. ప్రాజెక్టులపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టి



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : ఆగష్టు 8 : పెరుపల్లి గ్రామానికి సంబంధించిన ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన కోటిలింగాల ఆయకట్టు, నాగరాజు కట్టు, పెరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఇరిగేషన్ అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గౌరవ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు అధికారులు ఈ మూడు ప్రాజెక్టులను సందర్శించి, వాటి ప్రస్తుత పరిస్థితి, రైతులకు సాగునీటి అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరాలు సేకరించారు.పెరుపల్లి ప్రాంత రైతులకు సాగునీరు అందించడంలో ఈ మూడు ప్రాజెక్టులు కీలకపాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వాటి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేసిన అధికారులు, అవసరమైన పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరలోనే ఎమ్మెల్యేకు సమర్పిస్తామని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి చెందితే పెరుపల్లి పరిసర ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతులకు నీటి సమస్యలు తగ్గుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొల్ల రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి ఉపేందర్, రైతులు అలెం చంద్రయ్య, గురవయ్య, ధనసరి వెంకన్న, వజ రాంబాబు, ధామల్ల రామారావు, పప్పుల ప్రవీణ్, మూతి ఎర్రయ్య, లక్ష్మీనారాయణ, అలెం రాంబాబు, బాటయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోయినా ఆందోళన చెందవద్దు

### నోటీసు అందిన ఓటర్లు మాత్రమే సంబంధిత ఏ ఈ ఆర్ ఓ లకు అవసరమైన పత్రాలు సమర్పించాలి

రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి జిల్లా పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ --2026) ప్రక్రియలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు కనిపించని లేదా సంబంధిత కారణాలతో నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేసింది.నోటీసు జారీ చేయడం అనేది ఓటరు పేరు తుది ఓటరు జాబితా నుంచి తొలగించినట్లు కాదని, సంబంధిత ఓటరు తన అర్హతను నిరూపించుకునేందుకు అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అవకాశం కల్పించడమేనని అధికారులు తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు మాత్రమే తమకు వర్తించే పత్రాలలో సంబంధిత పత్రం యొక్క స్వయంగా ధృవీకరించిన ప్రతిని సంబంధిత ఏ ఈ ఆర్ ఓ లకు సమర్పించాలని సూచించారు.

## సమర్పించగల పత్రాలు

కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగి/పెన్షనర్‌కు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ పే మెంట్ కార్డు 01.07.1987కు ముందు భారతదేశంలో ప్రభుత్వం, స్థానిక సంస్థలు, బ్యాంకులు, పోస్టాఫీసు, ఎల్ ఐ సి లేదా ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసిన గుర్తింపు కార్డు/ధృవీకరణ పత్రం/ఇతర అధికారిక పత్రం. సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం. పాస్‌పోర్ట్. గుర్తింపు పొందిన విద్యా బోర్డులు/విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్/విద్యా ధృవీకరణ పత్రం. సంబంధిత రాష్ట్ర అధికార సంస్థ జారీ చేసిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం అటవీ హక్కుల ధృవీకరణ పత్రం సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన ఓ బి సి / ఎస్సీ /ఎస్టీ లేదా ఇతర కుల ధృవీకరణ పత్రం. వర్తించే చోట నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ కు సంబంధించిన పత్రాలు. చట్టం/పరిపాలనా నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు నిర్వహించే ఫ్యామిలీ రిజిస్ట్రేషన్. ప్రభుత్వం జారీ చేసిన భూమి/ఇంటి కేటాయింపు ధృవీకరణ పత్రం. ఆధార్‌కు సంబంధించి, భారత ఎన్నికల సంఘం 09.09.2025న జారీ చేసిన లేఖ నం. 23/2025-ఈ ఆర్ ఎస్ /లో పేర్కొన్న మార్గదర్శకాలు వర్తిస్తాయి.జనన తేదీ ఆధారంగా సమర్పించాల్సిన పత్రాలు01.07.1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు:తమ జనన తేదీ మరియు/లేదా జన్మస్థలాన్ని నిర్ధారించే పై జాబితాలోని ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించాలి.01.07.1987 నుంచి 02.12.2004 మధ్య భారతదేశంలో జన్మించిన వారు:తమ జనన తేదీ మరియు/లేదా జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రంతో పాటు, తండ్రి లేదా తల్లి జనన తేదీ/జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రాన్ని కూడా సమర్పించాలి.02.12.2004 తర్వాత భారతదేశంలో జన్మించిన వారు:తమకు సంబంధించిన పత్రంతో పాటు తండ్రి మరియు తల్లి జనన తేదీ/జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రాలను సమర్పించాలి. తల్లిదండ్రుల్లో ఎవరైనా భారతీయ పౌరులు కాకపోతే, వారి జనన సమయంలో చెల్లుబాటులో ఉన్న పాస్‌పోర్ట్, వీసా ప్రతులను సమర్పించాలి.భారతదేశం వెలుపల జన్మించిన వారు:విదేశాల్లోని భారత రాయబార కార్యాలయం/మిషన్ జారీ చేసిన జనన నమోదు ధృవీకరణకు సంబంధించిన ఆధారాన్ని సమర్పించాలి.రిజిస్ట్రేషన్/నేచురలైజేషన్ ద్వారా భారతీయ పౌరసత్వం పొందిన వారు:భారతీయ పౌరసత్వ నమోదు ధృవీకరణ పత్రం సమర్పించాలి.నోటీసు అందిన వారికి మాత్రమే పత్రాల సమర్పణడ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోయిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేసింది. సంబంధిత ఏ ఈ ఆర్ ఓ నుంచి నోటీసు అందుకున్న ఓటర్లు మాత్రమే, నోటీసులో సూచించిన విధంగా అవసరమైన పత్రాలను సమర్పించాలి.నోటీసు అందినంత మాత్రాన ఓటరు పేరు తొలగించబడినట్లు భావించరాదని, సంబంధిత పత్రాలను నిర్ణీత విధానంలో సమర్పించి తమ అర్హతను నిర్ధారించుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.అందువల్ల నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, నోటీసులో పేర్కొన్న సూచనల ప్రకారం సంబంధిత ఏ ఈ ఆర్ ఓ ను సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పించాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా ఎస్ ఐ ఆర్ --2026 ప్రక్రియను నిర్వహించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల ఆగస్ట్ 8జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి రామలక్ష్మమ్మ 70 సంవత్సరాలు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చింోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి శేఖర్, వెంకటరెడ్డి, చిన్న అంజయ్య, సల్మాన్ మరియు గ్రామస్తులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ ప్రధాన లక్ష్యం.

అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకూడదు --
అర్హత లేని వారి పేర్లు జాబితాలో ఉండకూడదుఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ --2026) కార్యక్రమం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన, తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు.ఎస్ ఐ ఆర్ --2026 కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్, సవరించిన ఎన్నికల షెడ్యూల్ తదితర అంశాలపై శనివారం రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25, 2026 నుంచి ఆగస్టు 10, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ ) ఇంటింటి సందర్శనలు నిర్వహించి ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. ఆగస్టు 10న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ, ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టనున్నట్లు వివరించారు. అనంతరం అక్టోబర్ 19, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలకు సంబంధించి ఎన్నికల సంఘం బి ఎల్ ఓ లకు ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకు వచ్చినందున, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే ఓటర్ల వివరాల్లో అవసరమైన సవరణలను పూర్తిస్థాయిలో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకూడదన్నారు. అదే సమయంలో అర్హత లేని వ్యక్తుల పేర్లు కూడా ఓటరు జాబితాలో ఉండకూడదు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా, ఎలాంటి తప్పులకు తావు లేకుండా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం" అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ తదితర ప్రక్రియలను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కు నాలుగు అంశాలపై పరిశీలన. ప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు తదితర అంశాలను పరిగణన లోకి తీసుకుని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రధానంగా పోలింగ్ కేంద్రాల పేరు మార్పు, స్థల మార్పు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల విలీనం అనే నాలుగు అంశాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండే ప్రత్యామ్నాయ భవనం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల స్థల మార్పుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా, నిర్దేశిత పరిమితికి మించి ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై పరిశీలన చేస్తున్నామని చెప్పారు. గతంలో 1,400 మంది ఓటర్ల పరిమితి ఉండగా, ప్రస్తుతం అది 1,200కు తగ్గిన నేపథ్యంలో సంబంధిత నిబంధనల ప్రకారం కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తగినంత ఓటర్ల సంఖ్య లేని పోలింగ్ కేంద్రాలను సమీపంలోని ఇతర పోలింగ్ కేంద్రాలతో విలీనం చేసే ప్రతిపాదనలను కూడా నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.గేటెడ్ కమ్యూనిటీల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు పరిశీలనపట్టణ ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లో నివసించే ఓటర్లకు పోలింగ్ రోజున మరింత సౌకర్యం కల్పించేందుకు గేటెడ్ కమ్యూనిటీ లకు సమీపంలో లేదా నిబంధనలకు అనుగుణంగా ఆయా కమ్యూనిటీ లలోనే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు చేశారు. ఒకే ప్రాంతంలో రెండు లేదా మూడు పోలింగ్ కేంద్రాలు ఉన్న సందర్భాల్లో ఓటర్లకు మరింత చేరువగా, సౌకర్యవంతంగా ఉండే ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు సమయంలో కూడా సంబంధిత వివరాలు, సమగ్రంగా పరిశీలించి, నిర్ధారణ అనంతరం మాత్రమే పేర్లను తొలగించాలని కోరారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎస్ ఐ ఆర్ --2026 ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి ఎల్ ఓ లు , ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి పారదర్శకమైన, విశ్వసనీయమైన, తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, ఈఆర్‌ఓలు సరిత, పార్థసింహా రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఆర్ఓ శారద దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు సత్తు వెంకట్ రమణ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బాబు లాల్, బిజెపి నాయకులు ఎన్. మల్లారెడ్డి, ఎస్. విజయ్ కుమార్, బి.ఎస్.పి నాయకులు బి. అనంత రాములు, అదిరాల రవి కుమార్, ఎంఐఎం పార్టీ నాయకులు మహమ్మద్ తాహెర్, సిపిఐ నాయకులు కే. నరసింహారెడ్డి, జే. ఆనంద్ గౌడ్, విజయానందన్, జే. సదానందం, జి. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మేలు జాతి దూడల ప్రదర్శనలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ కె చిన్నవెంకరెడ్డి.



ఒంగోలు ఆగస్టు 08) కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేలు జాతి దూడల ప్రదర్శన శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ కె చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ నేటి లేగ దూడలే రేపటి



కామధేనువులని తెలియజేశారు. లేగ దూడలను సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా పెంపకం చేపట్టాలని తెలియజేశారు. త్రోవగుంట పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి. బసవ శంకర్రావు మాట్లాడుతూ లేగ దూడలలో సరైన యాజమాన్య పద్ధతులను పాటించకపోవడం వలన 30 శాతం దూడలు మరణానికి గురి అవుతున్నాయని తెలియజేశారు. వీటి యొక్క నివారణకై స్థానిక పశువైద్యులు సూచనల మేరకు దూడల పోషణ చేయాలని తద్వారా ఉత్పత్తి ఉత్పాదకత పునరుత్పత్తి పెంపొందించడం జరుగుతుందని అప్పుడు పాడి రైతులు ఆర్థికంగా ఎదుగుదలకు గురవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాదర్తి గ్రామానికి చెందిన 40 లేగ దూడలు ప్రదర్శనకు రావటం జరిగిందని యొక్క జాతి బరువు మరియు పోషణ ఆధారంగా ఎంపిక చేసిన దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. పాల్గొన్న దూడలకు పాలక్యాను, బలవర్ధక మందులు, నట్టల నివారణ మందులు, మినరల్ బ్రిక్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కొత్తపట్నం మరియు ఇతను వైద్య అధికారులు డాక్టర్ కే ప్రశాంతి, సిహెచ్ అమూల్య, ఒంగోలు డిఎల్డిఏ పశు వైద్యాధికారి డాక్టర్ ఆశ, భావన, ఆచార్య ఎన్జీరంగా సర్వీసెస్ ఫౌండేషన్ ఒంగోలు ప్రతినిధులు దీవి శివరాం, చుంచు శేషయ్య, ధూళిపాళ్ల వీరనారాయణ, మండవ శ్రీనివాసరావు, పశువైద్య సిబ్బంది మరియు పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి రాధాకృష్ణ ,కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కలిసి సమావేశం నిర్వహించారు .



ఏలూరు జిల్లా ,కైకలూరు ,ఆగస్టు 8 ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అష్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం కలిదిండి .ఏఎంసి (మార్కెట్ యార్డు) నందు రాష్ట్ర గృహనిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి , ఏలూరు శాసనసభ్యులు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి రాధాకృష్ణ (చంటి) తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతు సీఎం పర్యటన కలిదిండిలో నూతన ఉత్సాహంతో పండగలా జరపాలని కూటమి నేతలు ఆనందతసోహాలతో సభను విజయవంతం చేయాలనీ అన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల సమ్మేళనంతో కలిదిండి గడ్డ దద్దరిల్లాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు కి భారీ ఎత్తున అపూర్వ ఘనః స్వాగతం పలుకుతూ పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# డీఎస్సీ అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి

అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం బడ్డుకొండ అప్పలనాయుడు

డీఎస్సీ అవకతవకలపై విచారణకు డిమాండ్.. యువత భవిష్యత్తు కోసం పోరాటం



నెల్లిమర్ల నియోజకవర్గం ఆగస్టు 08 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఏపీ యువత పోరాటం కార్యక్రమంలో భాగంగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలను నిరసిస్తూ నెల్లిమర్ల నియోజకవర్గంలో మూడో రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన రామతీర్థం జంక్షన్ వద్ద భోగాపురం, డెంకాడ మండలాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే సమగ్ర, పారదర్శక విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విచారణ ద్వారా వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.యువత, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని



తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం బాధ్య తాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు పెనుమత్స సురేష్ బాబు, నియోజకవర్గ పరిశీలకుడు నెక్కేల నాయుడు బాబు పాల్గొన్నారు.అలాగే భోగాపురం మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, నెల్లిమర్ల మండల జడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, నగర పంచాయతీ పార్టీ అధ్యక్షుడు చిక్కాల సాంబ, జడ్పీటీసీ ప్రతినిధి పడాల భానుప్రకాష్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, డెంకాడ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నింటి తమ్మి నాయుడు, ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి సుందర హరీష్, వైస్ చైర్మన్లు సముద్ర రామారావు, కారుకొండ కృష్ణ, ఎస్సీ సెల్ కార్యదర్శి రేగానా శ్రీను, అంగన్వాడీ అధ్యక్షురాలు పతివాడ కృష్ణవేణి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వాసు జగదీశ్వరి అధ్యక్షతన

# చేగొండపల్లిలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు..

గిరిజన చట్టాలు హక్కులపై ప్రతి గిరిజనుడికి అవగాహన కలిగివుండాలి..

సంస్కృతి సాంప్రదాయాలను ఎప్పటికీ మర్చిపోకూడదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.



పోలవరం ఆగస్టు 8)ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పోలవరం మండలం చేగొండపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అధ్యక్షతన శనివారం ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి ఆదివాసీ జండాను ఆవిష్కరించారు. ఆదివాసీ ప్రజలకు ఆదివాసీ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఆదివాసీల త్యాగాలు, పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని ప్రకృతి పరిరక్షణలో ఆదివాసీల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరీ మాట్లాడుతూ ప్రపంచంలోని



ఆదివాసీ ప్రజల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు మరియు వారి జీవన విధానాన్ని గౌరవిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు ఐక్యరాజ్యసమితి 1994లో ఆదివాసీల భూములు, అడవులు మరియు సహజ వనరులపై వారి హక్కులను కాపాడడం కోసంఅంతరించిపోతున్న గిరిజన భాషలు, కళలు మరియు జీవన విధానాలను రక్షించడం కోసం ఆదివాసీ దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందన్నారు.ఆదివాసీ సమాజాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ మరియు వారి సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఆదివాసి హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఆదివాసీల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆదివాసిల రక్షణకు ప్రత్యేక చట్టాలు వచ్చినప్పటికీ అనేక ప్రాంతాల్లో ఆదివాసీ ప్రజలు భూమి కోల్పోవడం, జీవనోపాధి సమస్యలు, విద్య మరియు వైద్య సదుపాయాల కొరత, ఉపాధి అవకాశాల లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. భారతదేశంలో సంతాళ్, గోండ్, భీల్, కోయ, కొండరెడ్డి, సుగాలి,కొండదొర, భగత తదితర అనేక గిరిజన సమాజాలు తమ ప్రత్యేకమైన భాషలు, సంస్కృతులు మరియు సంప్రదాయాలను కొనసాగిస్తున్నాయన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూఆదివాసీ యువత విద్య, క్రీడా రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సోదెం రాజు మాస్టర్ ఎ టి ఎ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ సర్పంచ్ జారం సీతారామలక్ష్మి, మాజీ సర్పంచ్ యం. పరమేశ్వరావు,పెసా కమిటీ సభ్యులు ముచ్చిక చెల్లబ్బాయి , మిడియం రవిదోర, గ్రామ పెద్దలు యం. సింగరాజు, యం. పోసిరావు మాస్టర్, కాటాల వెంకటేశ్వరావు, యం. రామరావు, యం. శివకృష్ణ, మిడియం కన్నపరాజు,. కోటం కృష్ణ, టి. రమేష్, కె. సత్యనారాయణ, బి. బొజ్జి దొర, కొవ్వాసు శ్రీను, యం. నగేశ్వరావు , యం. యోగి, యం. బాలకృష్ణ, యం. విజయలక్ష్మి, యం. ఆదిలక్ష్మి, యం. రాజేష్, యం. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏజెన్సీ బంద్




పోలవరం ఆగస్టు 81 బై 70 చట్టం పరిరక్షణ కోసం సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లీడ్ కావాలని, జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ బంద్ భాగంగా పోలవరంలో బంద్ జయప్రదం అయింది. తొలుత ఆర్టీసీ బస్టాండ్ నుండి ఏటిగట్టు సెంటర్ వరకు నినాదాలు చేసుకుంటూ ఆదివాసీలు ర్యాలీ చేశారు.అనంతరం రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఆర్ లింగరాజు మాట్లాడారు.1 బై 70 చట్టం ఉమ్మడి రాష్ట్రంలో 56 ఏళ్ల క్రితం వచ్చిందని ఏజెన్సీ భూమి మీద కన్నేసిన గిరిజనేతర భూస్వాములు ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారని ఈ నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ అయ్యి ఆ చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నదని ఆయన అన్నారు .గిరిజనులకు భూములు లేకుంటే బ్రతికే లేదని ఇప్పటికే పోలవరం పేరుతో లక్షలాదిమంది గిరిజనులు నిర్వాసితులను చేశారని ఈ చట్టం రద్దు అయితే గిరిజనులు ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు మొదట గిరిజనులకే చెందాలని జీవో నెంబర్ 3 ఉన్నదని దాన్ని సుప్రీంకోర్టు కొట్టివేయడం విచారకరం అన్నారు. దానికి ప్రత్యామ్నాయం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు సంవత్సరాలగా చెబుతూ ఊరిస్తున్నారని తక్షణమే జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆదివాసీల ఉద్యమం ఉధృతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న వైసిపి గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం ద్రోహం చేస్తుంటే మౌనంగా ఉండడం కేవలం అధికారం కోసం తప్ప గిరిజనుల కోసం నోరెత్తి మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు బొరగం భూచంద్రావు, కార్యదర్శి మడివి చలపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సముద్రాల సాయి కృష్ణ పెద్ద ఎత్తున ఆదివాసి మహిళలు యువకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం .. రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..

చేగొండపల్లి లో డోర్ టు డోర్ కార్యక్రమం..





పోలవరం ఆగస్టు 8)పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో శనివారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 2ఏళ్ల పాలనపై ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు.బికూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో అర్హులైన వారికి ఏమన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల దృష్టి కి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారుప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని జగదీశ్వరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి శివ కృష్ణ, బోరగం బుజ్జి దొర, యరమళ్ళా రాజు ,మహిళలు , స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం నియోజవర్గంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మురళిరాజు గారు పర్యటన



ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలతో భీమవరం నియోజవర్గం ఇంచార్జ్ శ్రీ చినిమిల్లి వెంకటరాయుడు గారి ఆధ్వర్యంలో భీమవరం పట్టణం ప్రకాశం చెక్ నందు జరుగుచున్న పరీక్షలు లేకేజి అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యా దీవెన వసతి దీవెన బకాయిలు తక్షణమే చెల్లించాలని నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ౼ఞా +వఅ౼ ఔూ=




రిలే నిరాహార దీక్ష ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒ నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు ఈ కార్యక్రమంలో గూడూరు ఉమాబాల గారు,రాష్ట్ర కార్యదర్శి౼ా.ా రాజు గారు,వీరవసరం మండల అధ్యక్షులు చవాకుల సత్యనారాయణ గారు,జడ్పిటిసిలు,ఎంపీటీసీలు,సర్పంచులు యువత మరియు స్టేట్,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అయ్యా..! వీఆర్వోల పనితీరు చూడండి..!

పైసలు ఇస్తేనే పని చేస్తారా..?

35 సెంట్ల భూమికి రూ.3 లక్షలా..?

వీఆర్వోలపై రైతుల తీవ్ర ఆరోపణలు

తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన




కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 8:ప్రతి పనికీ ఓ రేటు.. డబ్బులు ఇస్తేనే పని.. లేకపోతే నెలల , సంవత్సరాల తరబడి తిప్పుకుంటున్నారు" అంటూ కుందుర్పి మండలంలో కొందరు వీఆర్వోల పనితీరుపై రైతులు, ప్రజలు చేస్తున్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తమ సమస్యలను పరిష్కరించాలంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న పనులకే విఆర్వోలు 500 నుంచి 1000 రూపాయల దాకా , విద్యుత్ కనెక్షన్స్, క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్స్, చిన్న చిన్న వాటికి సంబంధించిన వాటి డబ్బులు వసూలు చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. సంబంధించిన వివరాలు మేరకుకుందుర్పి మండల పరిధిలో 10 రెవెన్యూ గ్రామాలు, 13 పంచాయతీలు, 36 గ్రామాలు ఉండగా కేవలం ఆరుగురు, ఏడుగురు వీఆర్వోలు విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో కొందరు రెవెన్యూ సిబ్బంది పనితీరుపై వస్తున్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

## 35 సెంట్ల భూమికి రూ.3 లక్షలా..?

ఎనుములదొడ్డి పంచాయతీ పరిధిలోని బోధపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు చేసిన ఆరోపణలు చర్చకు దారితీశాయి. అన్నదమ్ముల మధ్య భూమి పంపకాలకు సంబంధించిన అగ్రిమెంట్ ప్రకారం సమస్యను పరిష్కరించాలని కోరుతూ గత మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నామని బాధితులు తెలిపారు. ఈ క్రమంలో 35 సెంట్ల భూమికి రూ.3 లక్షలు డిమాండ్ చేసినట్లు సంబంధిత వీఆర్వోపై వారు ఆరోపించారు.తమ వద్ద డబ్బులు తీసుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే పనులు ముందుకు సాగడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా..వీఆర్వోల పనితీరుపై మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని బాధితులు చెబుతున్నారు. తమ గోడు అధికారులకు చెప్పినా తగిన స్పందన లేకపోవడంతో ఎవరిని ఆశ్రయించాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తహసీల్దార్ స్పందన ఏది..?

వీఆర్వోలపై వస్తున్న ఆరోపణలపై వివరణ కోరేందుకు కుందుర్పి తహసీల్దార్ డి. ఓబులేష్‌ను చరవాణి ద్వారా పలుమార్లు సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందించలేదని తెలిపారు. పది సార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో ఆయన వివరణను పొందుపరచలేకపోయాం.మండల రెవెన్యూ వ్యవస్థకు బాధ్యత వహించే అధికారి నుంచి స్పందన లేకపోవడంపై బాధితులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాత్రికేయుల ఫోన్లకే స్పందన లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందోనని వారు ప్రశ్నిస్తున్నారు.

## 'ముగ్గురి' చుట్టూనే రెవెన్యూ వ్యవహారాలా..?

ఇదిలా ఉండగా.కుందుర్పి తహసీల్దార్ కార్యాలయంలో కీలక స్థానాల్లో ఉన్న ముగ్గురు రెవెన్యూ సిబ్బంది చుట్టూనే పలు వ్యవహారాలు నడుస్తున్నాయంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వారు ఉన్నతాధికారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, వారి పేర్లు చెప్పి పనులు చక్కబెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## తమరాడ స్రవంతి అధ్యక్షతన కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ అంటూ చేసిన అక్రమాలపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని పిలుపు .



ఏలూరు జిల్లా ,ఏలూరు ,ఆగస్టు 8 .వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు లిశ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయనిర్మల , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి తుమరాడ స్రవంతి అధ్యక్షతన కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ అంటూ చేసిన అక్రమాల పై సీబీఐ ఎంక్వైరీ చేసి కారకులైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష రేపు ఉదయం 9.30 గం లకు.కావున వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము.తేదీ : 08-08-2026సమయం:ఉదయం 9:30 గం లకు స్థలం : ఏలూరు నగర వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద. వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నగర కార్యాలయం.

## నాడు ఆరంభం అదుర్స్-నేడు విద్యార్థుల బెదుర్స్




ఏలూరు జిల్లా ,నూజివీడు ,ఆగస్టు 8 మసక బారుతున్న ట్రిపుల్ ఐటీల ప్రతిష్ఠ మంత్రి నియోజకవర్గంలో మరింత దిగజారిన ట్రిపుల్ ఐటీంతాజాగా ట్రిపుల్ ఐటీ కవరేజీ పై మీడియాకు ఆంక్షలుంవైస్ ఛాన్సలర్ ఒంటెద్దు పోకడలపై మీడియా ఆగ్రహం నూజివీడు:ఆరంభంలో అందరినీ ఆకట్టుకుంటూ రాష్ట్రంలో ఓ వెలుగు వెలిగిన ట్రిపుల్ ఐటీ లు నేడు నియంత్రణా లోపం, స్వార్థ, కుళ్ళు రాజకీయాలతో ప్రతిష్ఠ మంట కలిసి పోతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రవేశంపై మీడియాకు అధికారులు నిషేదాజ్ఞలు విధించడం మీడియా ప్రతినిధుల ఆగ్రహానికి సైతం దారి తీసింది. క్యాంపస్ లో జరిగిన, జరుగు తున్న తంతులను, పరిణామాలను వరుస కథనాలతో బహిర్గతం చేస్తున్న నూజివీడు మీడియాపై అడ్డగోలు ఆంక్షలు విధించిన అధికారులు.ట్రిపుల్ ఐటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియమకాల్లో పెరుగుతున్న రాజకీయ నాయకుల సిఫార్సులు, ఒత్తిడులు.విద్యార్థుల భోజనాల్లో గ్రుడ్డు,చికెన్ పెట్టకుండానే బిల్లులు చేసుకోవడంపై విస్తృతంగా వార్తలు ప్రసారం చేసిన మీడియా.మీడియా ప్రతినిధులను ట్రిపుల్ ఐటీలోకి అనుమతించ వద్దంటూ ప్రధాన గేటు సెక్యూరిటీ సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య మద్దాలి లక్ష్మీ నారాయణరావు.వైస్ ఛాన్స్ లర్ ఏకపక్ష నిర్ణయాలతో తలలు పట్టుకుంటున్న పరిపాలన విభాగం ఉద్యోగులు.సమాచారశాఖ మంత్రికి సవాలుగా మారిన తాజా ఉత్తర్వుల వ్యవహారం.

## లింగపాలెం జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకన్న వారి యొక్క సిబ్బందితో

కలిసి అవగాహన సదస్సు లోటోల్ ఫ్రీ నెంబర్లు, రోడ్డు భద్రతపై పోలీసుల సూచనలు చేసినారు



ఏలూరు జిల్లా ,జంగారెడ్డిగూడెం ,ఆగస్టు 8)ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు జంగారెడ్డిగూడెం డీఎస్పీ శ్రీ వెంకటేశ్వర్లు యొక్క ఆదేశాల మేరకు, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ధర్మాజీగూడెం ఎస్సై శ్రీ వెంకన్న మరియు వారి సిబ్బంది లింగపాలెం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ల వినియోగంవిద్యార్థులు ఆపద సమయంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వివిధ టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. డయల్ 112 అత్యవసర పోలీస్, ఫైర్ లేదా వైద్య సహాయం కొరకు. 181 మహిళల రక్షణ మరియు సహాయం కొరకు ఉమెన్ హెల్ప్ లైన్ 1098 బాలల సంరక్షణ మరియు సహాయం కొరకు1930 సైబర్ మోసాలు జరిగినప్పుడు ఫిర్యాదు చేయడానికి రహదారి ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవారు ప్రాణ రక్షణ కొరకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విద్యార్థులకు హితవు చెప్పారు. తాము తెలుసుకున్న ఈ అంశాలను తమ ఇంట్లో ఉండే పెద్దలకు, చుట్టుపక్కల వారికి కూడా తెలియజేసి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.""""""

## ప్రవాసాంధ్రుల అంతర్జాతీయ సేవలకు కాట్రేనిపాడు వాసి నియామకం

ఏలూరు జిల్లా ,నూజివీడు ,ఆగస్టు 8 నూజివీడు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అంతర్జాతీయ టూర్ కో-ఆర్డినేటర్ గా నియోజకవర్గం లోని ముసునూరు మండలం కాట్రేనిపాడు కు చెందిన రాపర్ల మురళీకృష్ణ నియమితులైన సందర్భంగా మిత్రులు,బంధువులు, గ్రామస్తుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మురళీకృష్ణ ఇకపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే విదేశీ పర్యటనల సమన్వయకర్తగా పని చేస్తారని, ఆయన సేవలను గుర్తించిన కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ టూర్ కోఆర్డినేటర్ గా నియమించినట్లు నాగార్జున సాగర్ కెనాల్ వేంపాడు మేజర్ సాగు నీటి పారుదల సంఘ రాపర్ల బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. విదేశీ పర్యటనలు, ప్రవాసాంధ్రుల సమావేశాలు, అంతర్జాతీయ ప్రతినిధులను సమన్వయ పరుస్తూ, ఈవెంట్స్ ను పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. అంతర్జాతీయ సమావేశాలకు ఎజెండాలు, ప్రణాళికల సిద్ధం, వేదికల ఏర్పాటు, లాజిస్టిక్స్, ప్రోటోకాల్ బాధ్యతలు నిర్వహిస్తారు. అంతర్జాతీయ కో-ఆర్డినేటర్ గా నియమితులైన మురళీకృష్ణ ను రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేకంగా అభినందించారని బాలకృష్ణ తెలిపారు.



## డీఎస్సీ పై రిలే నిరాహార దీక్షలు

ఏలూరు జిల్లా ,కామవరపు కోట ,ఆగస్టు 8 ) నియోజకవర్గం:కామవరపుకోటఈ రోజు అక్రమ డి.ఎస్.పి.సి పై రీలే నిరాహార దీక్షలకి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కామవరపుకోట బస్ స్టాండ్ వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్ద రీలే నిరాహార దీక్ష చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చింతలపూడి నియోజకవర్గం శ్రీ ఇంచార్జ్ కంభం విజయరాజు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులని గాలికి వదిలేసిన పార్టీ ఈ కూటమి ప్రభుత్వం అని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షులు శ్రీ ర్యాంకుల సత్యనారాయణ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ సాయినా కనకరాజు బొల్లు వెంకట సత్యనారాయణ తమ్మిశెట్టి గిరిజ మేడం డాక్టర్ సుబ్రమణ్యం దేవరపల్లి రామ్మోహన్ రావు గుర్రాల రవి పెద్ది రాజు నానాది సాగర్ వెగ్రి శీను రఘుపతి రెడ్డి మేడమ్ కి పద్మాదేవి మేడంకి చిన్న శ్రీను సాయిల స్వాతి ప్రశాంతి వరాలమ్మ కరటూరి భాగస్వామ్య మేరుగు బాబురావు సిరిసిటీ సిద్దిరాజు తాళ్లూరి రమేష్ ఆడమిల్లి అచ్చియ్య జోడాల వెంకట కృష్ణ భీమిరెడ్డి వెంకన్న బాబు యాదాద్రి పీటర్ నిట్ట సురేష్ ప్రశాంత్ ఉప్పలపాటి మోహన్రావు భోగయ్య బొచ్చు సర్వేశ్వరరావు మహేష్ కానూరి రామయ్య అనిల్ ఏసు పాదం కిషోర్ అచ్చిత్ రావు ఈ రిలే నిరాహార దీక్షకు పాల్గొనడం జరిగింది.



## డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం వాస్తవాలతో కౌంటర్ ఇచ్చిన ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి భరత్ కుమార్



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8) అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేని అసమర్థ వైసీపీ ప్రభుత్వం... ఈరోజు నిరుద్యోగుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని టీం మద్దిపాటి మండిపడింది.ప్రజలు గద్దె దించినా వైసీపీ నేతలకు ఇంకా వాస్తవాలు అర్థం కాలేదని, అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఏం చేశారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని గోపాలపురం నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు కొత్తపల్లి భరత్ కుమార్ సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ నిర్వహించింది. అర్హత సాధించిన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించింది. త్వరలోనే మరో డీఎస్సీ నోటిఫికేషన్‌కు ప్రభుత్వం సిద్ధమవుతోంది. విద్యారంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది.ఇన్ని చేస్తూ నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిపై అసత్య ఆరోపణలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని భరత్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.డీఎస్సీని పారదర్శకంగా, ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు... గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ఎందుకు ఇవ్వలేకపోయారో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి.ఉద్యోగం సాధించిన యువతే ఈ ప్రభుత్వ పనితీరుకు ప్రత్యక్ష సాక్ష్యం.నిజాలు ప్రజల ముందు ఉన్నాయి... ఇక నాటకాలతో ప్రజలను మభ్యపెట్టలేరు!గోపాలపురంలో ఈరోజు నిర్వహిస్తున్న సభ కూడా ప్రజా సమస్యలపై పోరాటం కంటే రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నమేనని టీం మద్దిపాటి స్పష్టం చేసింది.

## కళ్యాణదుర్గం కూటమి ఎమ్మెల్యే సురేంద్రబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కళ్యాణదుర్గం జనసేన నాయకులు, వీరమహిళలు!!







కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 8కళ్యాణదుర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జన్మదినం సందర్భంగా.ఎమ్మెల్యే సురేంద్రబాబు చేతుల మీదుగా కళ్యాణదుర్గం జనసేన పార్టీ తరపున కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాల్యం రాజేష్ తిరుమల తిరుపతి నుండి స్వయంగా తీసుకువచ్చిన ప్రసాదం లడ్డూను ఎమ్మెల్యే సురేంద్రబాబు కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాల్యం రాజేష్ ,గంగరాజు, వి.హెచ్.రాయుడు, కదిరిదేవరపల్లి వెంకటేష్, రాఘవేంద్ర, మరియు జనసేన వీరమహిళలు, శ్రావణి, మమత, కల్పన, రిషి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తారీఖున కలిదిండి మండలం కలదిండి నందు జరగబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నిమిత్తం కలిదిండి మార్కెట్ యార్డ్ గ్రౌండ్ పరీక్షలన



ఏలూరు జిల్లా ,కలిదిండి ,ఆగస్టు 8 ఈనెల 10వ తారీఖున కలిదిండి మండలం, కలిదిండి నందు జరగబోయే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఈరోజు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ, కలిదిండి మార్కెట్ యార్డ్, హెలిపాడ్, మీటింగ్ ప్రాంగణాన్ని పరిశీలించి కార్యక్రమం విజయవంతం చేయడం పై స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి , సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ , కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ , ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) .ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు కో కన్వీనర్ కొడాలి వినోద్, నియోజకవర్గ అబ్జర్వర్ గంట త్రిమూర్తులు , ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ , జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ , ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న , మార్కెట్ యార్డ్ చైర్మన్ కురెళ్ళ ఏడుకొండలు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి , మరియు క్లస్టర్ ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అగ్రవర్ణ పేదలకు (ఈబీసీ) అన్యాయం

ఈబీసీ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అగ్రవర్ణ పేదలకు అన్యాయం జరుగుతోందని ఈబీసీ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణ పేదలు (ఈబీసీ) కూడా అర్హులేనని, వారికి కూడా సమాన అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అగ్రవర్ణ పేద కుటుంబాలు నివాస గృహాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారికి ఇంద్రమ్మ ఇళ్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అగ్రవర్ణ పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇంద్రమ్మ ఇళ్ల పంపిణీలో ఈబీసీ వర్గానికి తగిన వాటా కల్పించాలని ఈబీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది.

# తల్లిపాలు... శిశువు తొలి హక్కు -- ఆరోగ్యకర తెలంగాణకు బలమైన పునాది...

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘన ముగింపు... ఏడాది పొడవునా అవగాహన కొనసాగించాలని ప్రజల ఆకాంక్ష

పుట్టిన శిశువుకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన తొలి అమృతం. శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని అందించే అత్యుత్తమ ఆహారం తల్లిపాలే. ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై విశేష చైతన్యాన్ని కల్పించింది.

**ప్రభుత్వ ప్రచారంతో పెరిగిన అవగాహన...**

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక కౌన్సెలింగ్ అందించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రమాణ స్వీకార కార్యక్రమాలు, ఇంటింటికీ ప్రచారం ద్వారా తల్లిపాలే శిశువుకు అమృతంతో సమానమని ప్రజలకు వివరించారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లలో జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో తల్లిపాల ఆవశ్యకతపై సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచనలు చేయడం జరిగింది.

**శిశువుకు తొలి గంటలోనే తల్లిపాలు...**

వైద్య నిపుణుల సూచనల ప్రకారం శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరం. తొలి పాలు (కొలస్ట్రం)లో ఉండే యాంటీబాడీలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందిస్తాయి. మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని వైద్యులు సూచిస్తున్నారు.

**తల్లిపాల ప్రయోజనాలు ఎన్నో...**

తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడమే కాకుండా విరేచనాలు, న్యుమోనియా, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు వంటి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి పెరుగుదలకు తోడ్పడతాయి. తల్లులకు కూడా ప్రసవానంతరం త్వరగా కోలుకోవడం, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ ప్రమాదం తగ్గడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**వైద్యుల సలహాలు...**

తల్లిపాలు శిశువుకు అత్యంత సురక్షితమైన, పరిశుభ్రమైన, సంపూర్ణ ఆహారమని వైద్యులు పేర్కొంటున్నారు. తల్లులు సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం, ఒత్తిడికి దూరంగా ఉండడం ద్వారా తల్లిపాల ఉత్పత్తి మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.

**అవగాహన ఏడాది పొడవునా కొనసాగాలి...**

ఈ ఏడాది వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన పొందాయి. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమనే సందేశం విస్తృతంగా చేరింది. అయితే ఈ అవగాహన కార్యక్రమాలు కేవలం వారోత్సవాలకే పరిమితం కాకుండా ఏడాది పొడవునా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ప్రజలు, వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గర్భిణులు, బాలింతలకు తరచూ అవగాహన సదస్సులు, ఆరోగ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని సూచిస్తున్నారు.

**ఆరోగ్యవంతమైన తెలంగాణకు తల్లిపాలే పునాది...**

ఆరోగ్యవంతమైన భావితరాలను తీర్చిదిద్దడంలో తల్లిపాల పాత్ర అమోఘం. ప్రభుత్వ చర్యలు, వైద్యుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల సహకారం, సమాజ భాగస్వామ్యం కలిసివస్తే ప్రతి శిశువుకు తల్లిపాల హక్కు సాకారం అవుతుంది. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ముగిసినా, “తల్లిపాలపై అవగాహన ప్రతి రోజూ కొనసాగాలి” అనే సందేశమే ఈ ఏడాది కార్యక్రమాల ప్రధాన ఫలితంగా నిలిచింది.

తల్లిపాలు కేవలం శిశువు ఆహారం మాత్రమే కాదు... ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్య వరం.సీనియర్

**పాత్రికేయురాలు సయ్యదా అలియా ఇస్మత్ సెల్: 8639754985**

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.